20-06-2025
శుక్రవారం
మల్కాజిగిరి

jayabherinews

JAYABHERIDAILY.COM

ప్రభాత
# జయభేరి

తెలుగు దినపత్రిక

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

సంపుటి : 02 | సంచిక : 263 | పేజీలు : 8 | వెల : 4

ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

JB జయభేరి



2 లో

## బేసిన్లపై బేసిక్ నాలెడ్జ్ లేని రేవంత్ రెడ్డి

### రేవంత్ రెడ్డి చేసిన ద్రోహానికి ఉరి తీసిన తప్పులేదు

**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి హరీష్‌రావు మీడియా సమావేశం నిర్వహించారు. హరీష్ రావు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు మీరు రాష్ట్ర ప్రజలందరూ కూడా చూశారు గత కొంతకాలంగా బనకచర్లను అడ్డుకోండి అని మేము మాట్లాడితే బోడి గుండు కు మోకాలుకు లంకె పెట్టినట్లు నిన్న రేవంత్ రెడ్డి మాట్లాడారని విమర్శించారు. అసలు విషయాన్ని పక్కనపెట్టి సొల్లు వాగుడు వాగారు ముఖ్యమంత్రి. బేసిన్ ల గురించి బేసిక్ నాలెడ్జ్ లేకుండానే రేవంత్ రెడ్డి మాట్లాడారు. బ్యాగుల మీద మంచి నాలెడ్జ్ ఉన్నట్టుంది గాని బేసిన్ల మీద నాలెడ్జ్ లేదు. పిపిటి పెట్టి మరీ రేవంత్ రెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి తమ అజ్ఞానాన్ని బయట పెట్టుకున్నారు. సీఎం, నీళ్ల మంత్రి బేసిక్ నాలెడ్జ్ లేకుండా ఉంటారని ప్రజలు అనుకుంటున్నారు. దేశం ముందు పరువు పోయే పరిస్థితి. అవగాహన లేకుండా మాట్లాడడం రాష్ట్రానికి పట్టిన దౌర్భాగ్యం. రేవంత్ రెడ్డి అంతులేనటువంటి అజ్ఞానంతో మూర్తిభవించిన మూర్ఖత్వంతో మాట్లాడారు. దేవాదుల ఏ బేసిన్ లో ఉందో తెలియదు.

## బనకచర్లను అడ్డుకోండి



- తెలంగాణ ప్రయోజనాలకు విరుద్ధంగా ప్రాజెక్టు ప్రతిపాదన
- జీడబ్ల్యూడీటీ, రాష్ట్ర పునర్విభజన చట్టం ఉల్లంఘనలకు పాల్పడుతున్న ఆంధ్రప్రదేశ్
- గోదావరిలో 1000, కృష్ణాలో 500 టీఎంసీల జలాల వినియోగానికి బ్లాంకెట్ ఎన్‌వోసీ ఇవ్వండి

**జయభేరి, ఢిల్లీ, జూన్ 19 :**

తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న గోదావరిబనకచర్ల ప్రాజెక్టు ప్రీ ఫీజుబిలిటీ రిపోర్ట్‌ను తిరస్కరించాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో గోదావరి జల వివాదాల ట్రైబ్యునల్ 1980 (జీడబ్ల్యూడీటీ), ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం2014లకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని కేంద్ర మంత్రికి వారు తెలియజేశారు. ఢిల్లీలోని శ్రమశక్తి భవన్‌లో జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్, ఆ శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ, ఇతర ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం సమావేశమయ్యారు. బనకచర్ల ప్రాజెక్టు అనుమతుల విషయంలో కేంద్ర ఆర్థిక శాఖ, పర్యావరణ శాఖ వ్యవహరిస్తున్న తీరుతో తెలంగాణ ప్రజలు, రైతుల్లో ఆందోళనలు నెలకొన్నాయని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. గోదావరి వరద

...మిగతాది 2 లో



## మన భాషా మనకు గుర్తింపు

**జయభేరి, న్యూఢిల్లీ జూన్ 19:**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా గురువారం నాడు మాట్లాడుతూ.. భారతీయ భాషలు దేశ ఆత్మకు, సాంస్కృతిక గుర్తింపుకు చిహ్నాలని, మన భాషా వారసత్వాన్ని తిరిగి స్వీకరించి ప్రపంచం ముందు గర్వంగా నిలబడే సమయం ఆసన్నమైందని అన్నారు. మాజీ IAS అధికారి అశుతోష్ అగ్నిహోత్రి రాసిన 'మై బూంద్ స్వయం, ఖుద్ సాగర్ హూ' పుస్తకాన్ని విడుదల చేసిన సందర్భంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ, భారతదేశంలో త్వరలో ఇంగ్లీష్ మాట్లాడేవారు సిగ్గుపడే రోజువస్తుందని అన్నారు. ఆయన మాట్లాడుతూ, "మార్పు సాధ్యం కాదని భావించేవారు, మార్పును నిశ్చయంగా తీసుకురాగలరని మర్చిపోతున్నారు. మన భాషలు మన సంస్కృతికి రత్నాలు, వాటి లేకుండా మనం భారతీయులుగా ఉండలేము." అని అన్నారు.దేశాన్ని అర్థం చేసుకోవడానికి విదేశీ భాష సరిపోదుభారతదేశం, దాని చరిత్ర, సంస్కృతి, మతాన్ని అర్థం చేసుకోవడానికి విదేశీ భాషలు ఎప్పటికీ సరిపోవని షా అన్నారు. ఆయన మాట్లాడుతూ, "అసంపూర్ణమైన విదేశీ భాషలతో భారతదేశాన్ని పూర్తిగా అర్థం చేసుకోలేము. ఇది సులభమైన పోరాటం కాదని నాకు తెలుసు, కాని భారతీయ సమాజం ఈ పోరాటంలో కచ్చితంగా విజయం సాధిస్తుందని నేను పూర్తిగా నమ్ముతున్నాను.

...మిగతాది 2 లో

## టోనీ బ్లెయిర్ తో లోకేష్ భేటీ

**జయభేరి, న్యూఢిల్లీ, జూన్ 19:**

బ్రిటన్ మాజీ ప్రధాని, టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ ఛేంజ్ (టిబిఐ) వ్యవస్థాపకుడు టోనీ బ్లెయిర్ తో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ న్యూఢిల్లీలో భేటీ అయ్యారు. న్యూఢిల్లీలోని తాజ్ ప్యాలెస్‌లో టోనీ బ్లెయిర్‌ను మంత్రి లోకేష్ కలుసుకుని పలు అంశాలపై చర్చించారు. గతేడాది జులై నెలలో బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ ను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ముంబాయిలో కలిశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కార్యకలాపాలు, విద్యావ్యవస్థలో ఎఐ టూల్స్ ను ఉపయోగించడానికి తమ సంస్థ అయిన టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ ఛేంజ్ (టిబిఐ) ద్వారా సహకరించేందుకు టోనీ బ్లెయిర్ అంగీకరించారు. ఆ మేరకు విద్యా





రంగంలో అధునాతన సాంకేతికతను అమలుచేయడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడానికి ఎపి విద్యాశాఖ, టోనీబ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్ (టిబిఐ) మధ్య 2024 డిసెంబర్ లో ఒప్పందం కుదిరింది.ఈ ఒప్పందంలో భాగంగా టిబిఐ విజయవాడలో తమ ఎంబెడెడ్ బృందాన్ని మోహరించి రెండు ప్రధాన

...మిగతాది 2 లో

## భారత్ కు ఈజిప్ట్ మద్దతు

**జయభేరి, న్యూఢిల్లీ, జూన్ 19:**

ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య వారం రోజుల నుంచి దాడులు జరుగుతున్నాయి. ఈ దేశాల మధ్య వివాదం ముదురుతుందే కానీ, తగ్గడం లేదు. ఆ దేశాల్లో ఉండే వారు ప్రమాదంలో ఉన్నారు. ఈ రెండు దేశాలలో కూడా పెద్ద సంఖ్యలో భారతీయులు నివసిస్తున్నారు. దీంతో.. వారిని రక్షించేందుకు భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధును ప్రారంభించింది. ప్రభుత్వం అర్మేనియా దేశం ద్వారా ఇరాన్‌లో చిక్కుకున్న భారతీయులను తిరిగి తీసుకువస్తోంది. అదే సమయంలో ముస్లిం దేశం ఈజిప్ట్ ఇజ్రాయెల్ నుండి భారతీయుల తిరిగి రావడానికి భారత్‌కు సహాయ హస్తం అందించింది. ఇజ్రాయెల్ నుండి ప్ర



జలను తరలించడంలో భారతదేశానికి సహాయం చేస్తామని ప్రకటించింది. భారతదేశంలోని ఈజిప్టు రాయబారి కమెల్ గలాల్ మాట్లాడుతూ.. ఇజ్రాయెల్ నుండి ప్రజలను తరలించడానికి తమ దేశం

...మిగతాది 2 లో

## జూబ్లీహిల్స్ లో గెలుస్తా... అజారుద్దీన్



**జయభేరి, హైదరాబాద్, జూన్ 19:**

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతితో నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యం అయింది. అధికార పార్టీ నుంచి ఎవరు పోటీ చేస్తారని అంశంపై పార్టీలోను, నియోజకవర్గం లోనూ పెద్ద ఎత్తున చర్చలు జరుగుతున్నాయి. జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి, పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యుడు మహమ్మద్ అజారుద్దీన్ ఆయన నివాసం వద్ద విలేకరులతో మాట్లాడారు. తాను కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీలో ఉన్నట్లు స్పష్టం చేశారు. తనకు గత అసెంబ్లీ ఎన్నికల్లో చివరి క్షణంలో టికెట్ ఇచ్చినప్పటికీ ఆఖరి వరకు పోరాడానని తక్కువ ఓట్లతో ఓడిపోవడం జరిగిందని అన్నారు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో సగం సికింద్రాబాద్ పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాల కంటే జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో అత్యధిక ఓట్లు కాంగ్రెస్ పార్టీకి వచ్చేలా తాను పనిచేశానని అన్నారు. తమ పార్టీలోనే ఉన్న కొంతమంది వ్యక్తులు కావాలని కొన్ని పత్రికల్లో, మీడియా మాధ్యమాల్లో, వెబ్ సైట్ల లో తప్పుడు వార్తలు రాయిస్తున్నారని, తనకు టికెట్ ఇవ్వడంలేదని ప్రచారం చేస్తున్నారని ఈ విషయాన్ని కూడా తాను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు.

...మిగతాది 2 లో

మొదటిపేజీ తరువాయి

## బనకచర్లను అడ్డుకోండి

జలాల ఆధారంగా బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదిస్తున్నామని ఏపీ చెబుతోందని.. జీడబ్ల్యూడీటీ1980లో వరద జలాలు, మిగులు జలాల ప్రస్తావనే లేదన్నారు. 2014 ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఏ రాష్ట్రంలోనైనా నూతన ప్రాజెక్ట్ నిర్మించాలనుకుంటే ముందు ఆ నదీ యాజమాన్య బోర్డు, కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ), జల్‌శక్తి మంత్రి అధ్యక్షతన రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉండే ఎపెక్స్ కౌన్సిల్‌లో చర్చించి అనుమతి పొందాలని.. బనకచర్ల విషయంలో ఏపీ వీటన్నింటిని ఉల్లంఘిస్తోందని కేంద్ర మంత్రికి తెలియజేశారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం, జల్‌శక్తి మంత్రిత్వ శాఖ తక్షణమే జోక్యం చేసుకొని బనకచర్ల ప్రాజెక్ట్ ముందుకెళ్లకుండా చూడాలని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సీడబ్ల్యూసీ పరిధిలోని సాంకేతిక సలహా మండలి నుంచి అనుమతులు పొందకుండానే వరద జలాల పేరుతో పోలవరం కింద పురుషోత్తపట్నం, వెంకటనగరం, పట్టిసీమ, చింతలపూడి ఎత్తిపోతల పథకాలను ఏపీ చేపట్టిందని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలియజేశారు. జీడబ్ల్యూడీటీ1980 నిబంధనల ప్రకారం పోలవరం డిజైన్లు మార్పు చేసిందని, పర్యావరణ అనుమతులకు విరుద్ధంగా పనులు చేపడుతోందని.. తాము అభ్యంతరాలు లేవనెత్తినా పనులు మాత్రం కొనసాగిస్తూనే ఉందని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం వివరించారు. జాతీయప్రాజెక్టు అయిన పోలవరం విషయంలో ఎటువంటి నిబంధనలు ఉల్లంఘించకుండా కేంద్ర ప్రభుత్వం దృష్టిసారించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. గోదావరిలో వరద జలాలున్నాయని నిజంగా ఏపీ భావిస్తుంటే పోలవరంబనకచర్లకు బదులు కేంద్రం నిధులు ఇచ్చే ఇచ్చంపల్లినాగార్జున సాగర్ అనుసంధానం ద్వారా పెన్నా బేసిన్‌కు నీళ్లు తీసుకెళ్లే విషయంలో చర్చకు తాము సిద్ధమని కేంద్ర మంత్రికి సీఎం, రాష్ట్ర మంత్రి తెలిపారు. కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్2 తీర్పు త్వరగా వెలువడేలా చూడాలని కేంద్ర మంత్రికి సీఎం, రాష్ట్ర మంత్రి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రయోజనాల విషయంలో తాము ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీపడబోమని, అన్ని వేదికల ద్వారా సమస్యలు సామరస్యపూర్వకంగా పరిష్కారానికి ప్రయత్నిస్తామని సీఎం కేంద్ర మంత్రి పాటిల్ కు తెలియజేశారు. కేంద్ర స్పందన అనుకూలంగా లేకపోతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని కేంద్ర మంత్రికి సీఎం స్పష్టం చేశారు.

తెలంగాణకు గోదావరి నదిలో 1000 టీఎంసీలు, కృష్ణా నదిలో 500 టీఎంసీలు మొత్తంగా 1500 టీఎంసీల నీటి వినియోగానికి కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ నిరభ్యంతర పత్రం (ఎన్‌వోసీ) జారీ చేయాలని, దానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపాలని జల్‌శక్తిమంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టులకు అనుమతుల ప్రక్రియలో సత్వరం స్పందిస్తూ తెలంగాణ ప్రాజెక్టుల విషయంలో మాత్రం అలసత్వం ప్రదర్శించడం తగదని జల్‌శక్తిమంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ వైఖరితో ఇరు రాష్ట్రాల మధ్య పలు అపోహలు, ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతున్నాయన్నారు. పాలమూరురంగారెడ్డి, సమ్మక్కసారక్క, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టులకు నీటి కేటాయింపులతో పాటు అన్ని రకాల అనుమతులు వెంటనే మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. గంగా, యమునా నదుల ప్రక్షాళనకు నిధులిచ్చినట్లే మూసీ పునరుజ్జీవనానికి నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సుదీర్ఘంగా సాగిన సమావేశంలో తమ విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని వెల్లడించారు. బనకచర్లకు సంబంధించిన డీపీఆర్ తమకు అందలేదని కేంద్ర మంత్రి తెలిపారని... త్వరలోనే ఎపెక్స్ కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తామని హామీ ఇచ్చారని రాష్ట్ర మంత్రి ఉత్తమ్ తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, రాష్ట్ర నీటి పారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, కేంద్ర ప్రాయోజిత ప్రాజెక్టుల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

## టోనీ బ్లెయిర్ తో లోకేష్ భేటీ

అంశాలపై దృష్టి సారించి అభివృద్ధి చేస్తోంది. అందులో ఒకటి.. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యలో సంస్కరణలు, రెండు.. గ్లోబల్ ఇనిస్టిట్యూట్ ఫర్ గుడ్ గవర్నెన్స్ స్థాపన. ఏపీ విద్యాశాఖ, టిబిఐ మధ్య ఒప్పందం తర్వాత ఏ మేరకు పురోగతి సాధించారనే అంశంపై ఇద్దరు నేతలు సుదీర్ఘంగా సమీక్షించారు. రాష్ట్రంలో అమలుచేస్తున్న నైపుణ్యాభివృద్ధి ఎజెండా, స్కిల్ సెన్సస్, దేశం వెలుపల యువతకు ఉపాధి వంటి అంశాల్లో టిబిఐ సాంకేతిక మద్దతుపై ఈ సమావేశంలో చర్చించారు. గ్లోబల్ ఇనిస్టిట్యూట్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సలహాబోర్డులో చేరాల్సిందిగా టోనీ బ్లెయిర్ ను మంత్రి లోకేష్ ఈ సందర్భంగా ఆహ్వానించారు. నైపుణ్య శిక్షణ అంశాలు – గ్లోబల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ గుడ్ గవర్నెన్స్ స్థాపనకు సహకారంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, టోనీ బ్లెయిర్ ఇన్స్టిట్యూట్ మధ్య ఒప్పందం కుదిరింది. ఆగస్టులో విశాఖపట్నంలో జరగబోయే రాష్ట్రాల విద్యా మంత్రుల కాంక్లేవ్ కు TBI భాగస్వామిగా ఉంటుందని టోనీ బ్లెయిర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో విద్య శాఖ కార్యదర్శి కోన శశిధర్, టోనీ బ్లెయిర్ ఇన్స్టిట్యూట్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ కోసం నిర్మాణాత్మక సంస్కరణలు తీసుకువస్తున్నట్లు మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ మేరకు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దృష్టికి తీసుకువచ్చారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యాసంస్థల్లో విద్యాప్రమాణాల మెరుగుదలకు ప్రత్యేక సంస్కరణలు చేపడుతున్నట్లు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు వివరించారు. లెర్నింగ్ అవుట్ కమ్స్‌పై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఇందులో భాగంగా ఎడ్యుకేషన్ ఎకో సిస్టమ్ అభివృద్ధికి లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (ఎల్‌ఈఏపీ) కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యాప్రమాణాల మెరుగుదలకు 9,600 మోడల్ ప్రైమరీ స్కూళ్లను ఏర్పాటు చేశామని, వన్ క్లాస్ – వన్ టీచర్ విధానాన్ని అమలు చేస్తున్నామన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175 లీప్ స్కూళ్లను, 700 యూపీ స్కూళ్లను హైస్కూళ్లుగా అప్ గ్రేడ్ చేస్తున్నామన్నారు. అలాగే అకడమిక్, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఆధారంగా అత్యుత్తమ పాఠశాలలకు స్టార్ రేటింగ్ ఇస్తున్నాని తెలిపారు. అలాగే ప్రత్యేక టీచర్ ట్రాన్స్‌ఫర్ యాక్ట్ తీసుకువచ్చి సీనియారిటీ ప్రాతిపదికన ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు పూర్తి చేశామన్నారు.

## మన భాషా మనకు గుర్తింపు

ఆత్మగౌరవంతో మన భాషల్లో దేశాన్ని నడిపిస్తాము. ప్రపంచానికి నాయకత్వం వహిస్తాము." అని అన్నారు. అమిత్ షా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సమర్పించిన 'పంచ ప్రాణ్' (ఐదు ప్రతిజ్ఞలు) గురించి ప్రస్తావిస్తూ, ఇవి నేడు 130 కోట్ల మంది భారతీయుల సంకల్పంగా మారాయని అన్నారు. ఆయన మాట్లాడుతూ, "అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యం, బానిసత్వ మనస్తత్వం నుంచి విముక్తి, మన గర్వించదగిన గతానికి గర్వం, ఐక్యత, సమగ్రతకు అంకితం, పౌరులలో కర్తవ్య భావం ఈ ఐదు ప్రతిజ్ఞలతో, మనం 2047 నాటికి ప్రపంచ శిఖరాగ్రాన ఉంటాము. ఇందులో మన భాషలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి." అని అన్నారు. పుస్తక రచయిత అశుతోష్ అగ్నిహోత్రి అనుభవాల గురించి మాట్లాడుతూ, పరిపాలనా అధికారుల శిక్షణ వ్యవస్థలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని హోం మంత్రి అన్నారు. ఆయన మాట్లాడుతూ, "నేటికీ మన పరిపాలనా శిక్షణలో సానుభూతికి స్థానం లేదు, బహుశా ఇది బ్రిటిష్ కాలం నాటి ఆలోచనల ప్రభావం కావచ్చు. ఏ అధికారి అయినా సానుభూతి లేకుండా పరిపాలిస్తే, అతను పరిపాలన అసలు ఉద్దేశ్యాన్ని ఎప్పటికీ సాధించలేడు." అని అన్నారు. అమిత్ షా సాహిత్యం పాత్రను కూడా నొక్కిచెప్పారు. "దేశం అంధకారంలో మునిగిపోయినప్పుడు కూడా, సాహిత్యం మన మతం, స్వాతంత్ర్యం, సంస్కృతి జ్యోతిని వెలిగించింది. ప్రభుత్వాలు మారాయి, కాని ఎప్పుడైతే ఎవరైనా మన సంస్కృతి, సాహిత్యాన్ని టచ్ చేయాడానికి ప్రయత్నించారో, సమాజం దానిని వ్యతిరేకించింది. సాహిత్యం సమాజ ఆత్మ." అని అన్నారు.

## భారత్ కు ఈజిప్ట్ మద్దతు

భారతదేశానికి సహాయం చేస్తుందని అన్నారు. ఇజ్రాయెల్ ఈజిప్టు భూ సరిహద్దు భారతీయులను తిరిగి తీసుకురావడానికి ఒక ఎంపిక. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్‌కు మద్దతు ఈజిప్టు ఇప్పుడు భారత్‌కు సాయం చేస్తుండటంతో మరోసారి ఈ రెండు దేశాల మధ్య స్నేహం బంధం బలపడింది. ఇజ్రాయెల్ నుండి వెళ్లిపోవాలి అనుకునే భారతీయ పౌరులు భూ సరిహద్దును దాటే అవకాశాన్ని పొందవచ్చని టెల్ అవీవ్‌లోని భారత రాయబార కార్యాలయం తెలిపింది. 32,000 కంటే ఎక్కువ మంది భారతీయులు ఇజ్రాయెల్‌లో నివసిస్తున్నారు. కానీ గత నెలలో భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై భారతదేశం తీసుకున్న చర్యలను ప్రశ్నించింది. పాకిస్థాన్‌కు మద్దతుగా మాట్లాడింది. అయితే, భారత సైన్యం ఆపరేషన్ తర్వాత ఎంపీల ప్రతినిధి బృందం ఈజిప్టుకు చేరుకున్నప్పుడు, దాని స్వరం మారిపోయింది. ఉగ్రవాదంపై భారతదేశం అనుసరిస్తున్న విధానాన్ని ఆ దేశం ప్రశంసించింది. ప్రతి రంగంలోనూ భారతదేశంతో ద్వైపాక్షిక సహకారాన్ని బలోపేతం చేసుకుంటామని ఈజిప్టు స్పష్టంగా పేర్కొంది.

# వన్ నేషన్, వన్ ఎలక్షన్ రోడ్ మ్యాప్

**జమిలి ఎన్నికలపై వ్యవహారం మెల్లగా ముందుకు కదులుతోంది. ఇప్పటికే పార్లమెంట్ ముందుకు బిల్లు తీసుకొచ్చిన కేంద్ర ప్రభుత్వం.. జాయింట్ పార్లమెంటరీ కమిటీని కూడా ఏర్పాటు చేసింది. సో ఇప్పుడు ఆ జేపీసీ సంప్రదింపుల్లో బిజీబిజీగా ఉంది..**




ఎటు చేసి వన్ నేషన్, వన్ ఎలక్షన్ కు రోడ్ మ్యాప్ క్లియర్ చేస్తున్నట్లుగానే పరిస్థితులు చూస్తే అర్థమవుతోంది. అంతా కుదిరితే 2034 నుంచి సింగిల్ పోల్ ను వర్కవుట్ చేసే ప్రయత్నాల్లో ఉన్నారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై పెరిగిన స్పీడ్. భారత్ లో జమిలి ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. ఒకే దేశం ఒకే ఎలక్షన్.. విషయంపై మోడీ ప్రభుత్వం చాలా సీరియస్ గానే వర్కవుట్ చేస్తోంది. మాటిమాటికీ ఎన్నికలు రావడం, ఏదో ఒక రాష్ట్రంలో, ఏదో ఒక ప్రాంతంలో పోలింగ్ తో ఎలక్షన్ కోడ్ లు, అభివృద్ధి ఆగడం ఇవన్నీ సమస్యలను పెంచుతోంది. ఇదంతా కాదు.. ఒకేసారి ఎలక్షన్ జరిపేస్తే.. ఇక ఐదేళ్ల దాకా ఆ జోలికి వెళ్లే పరిస్థితి ఉండదు. పాలన సాఫీగా చేసుకోవచ్చు అన్న ఆలోచనతో కేంద్రం ఉంది. ఇప్పటికే జమిలి బిల్లును గతేడాది డిసెంబర్ లో లోక్ సభ ముందుకు తీసుకొచ్చింది. మరింత సంప్రదింపుల కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీని కూడా ఏర్పాటు చేసింది. ఈ జేపీసీకి పీపీ చౌదరి చీఫ్ గా ఉన్నారు. ఇటీవలే ఆయన కొన్ని విషయాలు షేర్ చేయడంతో జమిలి టైం దగ్గరపడిందన్న విషయాలు బయటికొచ్చాయి. దీంతో పొలిటికల్ సర్కిల్స్ లో ఉత్కంఠ పెరుగుతోంది. ఎప్పుడూ ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికలు. స్వాతంత్ర్యం వచ్చాక అటు లోక్ సభకు, ఇటు రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే ప్రభుత్వాలు కూలిపోవడం, రద్దవడం వంటి చర్యలతో మొత్తం ప్రాసెస్ మారిపోయింది. ఏదో ఒక ఏడాది.. ఏదో ఒక రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు చాలా కామన్ అయ్యాయి. దీంతో ఎప్పుడు చూసినా భారత్ లో ఎన్నికల వాతావరణమే కనిపిస్తోంది. ఇది టిపికల్ గా మారిపోయిందన్న వాదనలు పెరిగాయి. దీంతో కేంద్ర ప్రభుత్వం ఒక అడుగు ముందుకేసి జమిలి ఎన్నికలను తెరపైకి తీసుకొచ్చింది. మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసింది. ఆ కమిటి అన్ని రాష్ట్రాల్లో పర్యటించి రాష్ట్రపతికి రిపోర్ట్ కూడా సమర్పించింది. కాబట్టి ఇదంతా ముగిసిన చరిత్ర. మరి వాట్ నెక్స్ట్? 2034లో జమిలికి ముహూర్తమన్న జేపీసీ ఛైర్మన్. 2034లో జమిలి ఎన్నికలకు దాదాపుగా ముహూర్తం ఖరారైనట్లే అని జేపీసీ ఛైర్మన్ పీపీ చౌదరి అంటున్నారు. ఈలోపు పరిష్కరించాల్సిన సమస్యలు, రాజ్యాంగ సవరణలు, రాష్ట్రపతి నోటిఫై చేయడం, రాజకీయ నిర్ణయాలు, లాజిస్టికల్ ఇష్యూస్ ఇవన్నీ ఉన్నాయి. మరోవైపు రాష్ట్రాల్లో సంప్రదింపులు కూడా జరగాల్సి ఉంది. ఇప్పటికే కోవింద్ కమిటీ సంప్రదింపులు చేసి రిపోర్ట్ ఇచ్చినా..

***2027లో ఎన్నికలు జరిగితే 2032లో టెన్యూర్ ముగింపు. లోక్ సభతో పాటే ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు ఈ జమిలితో పదవీకాలానికి వచ్చిన ఇబ్బంది ఏమీ లేదు. కానీ వెనకా ముందు ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లోనే పరిస్థితి మారబోతోంది. అంటే 2026, 2027, 2028లో జరిగే రాష్ట్రాల అసెంబ్లీలు ఐదేళ్లు ప్రశాంతంగానే ఉంటుంది. ఆ తర్వాతే కథ మారుతుంది. అంటే 2027లో అసెంబ్లీ ఎన్నికలు జరిగితే.. ఆ టెన్యూర్ 2032లో ముగుస్తుంది.***

జేపీసీ ఆధ్వర్యంలో మరోసారి సంప్రదింపులు జరుగుతున్నాయి. నిజానికి 2034కి ముందు జమిలి ప్రణాళిక అమలు చేయాలనుకున్నారు. అయితే చాలా సవాళ్లు దాటాల్సి ఉండడంతో 2034కి షిఫ్ట్ అయింది. ఆర్టికల్ 82A ని కలపాలన్న ప్రతిపాదన. పైగా ఈ జమిలి బిల్లు ఇంకా మార్పులు చేర్పుల దశలో ఉంది. అంతే కాదు.. ఈబిల్లులో పేర్కొన్న విషయం ప్రకారం చూస్తే రాజ్యాంగంలో ఆర్టికల్ 82A ని కలపాలన్న ప్రతిపాదన ఉంది. కొత్తగా ఎన్నికైన లోక్‌సభ తొలి సమావేశం సందర్భంగా రాష్ట్రపతి అపాయింటెడ్ డేట్ ప్రకటించడానికి ఈ ఆర్టికల్ అనుమతిస్తుంది. కానీ ప్రస్తుత లోక్‌సభ మొదటి సమావేశం 2024లో ప్రారంభమవడంతో 2029లోనే చేయవచ్చు. రాష్ట్రపతి అపాయింటెడ్ డేట్ ప్రకటించడం కీలకం. అపాయింటెడ్ డేట్ రాష్ట్రపతి నోటిఫికేషన్ చేసిన తర్వాత, ఆ తర్వాత ఎన్నికైన రాష్ట్ర శాసనసభల పదవీకాలం 2029లో ప్రారంభమయ్యే లోక్‌సభ ఐదేళ్ల పదవీకాలానికి తగ్గట్లుగా మారుస్తారు. దీనర్థం ఏంటంటే.. అపాయింటెడ్ తేదీ తర్వాత ఎన్నికైన ఏ రాష్ట్ర అసెంబ్లీ అయినా దాని పదవీకాలం 2031 లేదా 2033లో ప్రారంభమైనా 2034 నాటికి ముగియాల్సిందే. సో ఈ మొత్తం ఎపిసోడ్ లో రాష్ట్రపతికి తదుపరి నోటిఫికేషన్ ఇచ్చే అవకాశం 2029 లోక్‌సభ ఎన్నికల తర్వాతే వస్తుంది. అప్పటికి బిల్లు ఆమోదం పొందితే నెక్స్ట్ లోక్‌సభ 2034 వరకు కొనసాగుతుంది. 50 శాతం రాష్ట్రాల అసెంబ్లీల ఆమోదం అవసరం. అప్పుడే జమిలికి ఛాన్స్ ఉంది. అయితే ఈ వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లు చట్టంగా మారాలంటే పార్లమెంట్ ఉభయ సభలు మూడింట రెండు వంతుల మెజారిటీతో ఆమోదించాలి. అంతటితో మ్యాటర్ ఆగదు. చట్టం అయిన తర్వాత కనీసం 50 శాతం రాష్ట్రాల అసెంబ్లీల కూడా దీన్ని ఆమోదించాలి. అయితే ఈ విషయంలో ఎన్డీఏ ఎక్కువ రాష్ట్రాల్లో అధికారంలో ఉంది. ఆ పని సులువు అవుతుంది. 20 రాష్ట్రాల్లో ఎన్డీయే పార్టీలు అధికారంలో ఉంటే ఇండియా బ్లాక్ 10 చోట్ల అధికారంలో ఉంది. లోక్‌సభలో 364 సీట్లు, రాజ్యసభలో 164 సీట్లు కావాలి. ప్రస్తుతం NDAకి లోక్‌సభలో 292 సీట్లు, రాజ్యసభలో 129 సీట్లు ఉన్నప్పటికీ బిల్లును ఆమోదించడానికి అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ లేదు. లోక్‌సభలో 364 సీట్లు, అలాగే రాజ్యసభలో 164 సీట్లు అవసరం. కానీ ఇప్పుడు ఎన్డీఏకు ఆ బలం లేదు. దీంతో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఇండియా కూటమి పార్టీలు, అలాగే తటస్థ పార్టీల మద్దతు అవసరం.

మరి అవి ఎంత వరకు సపోర్ట్ ఇస్తాయన్నది కీలకంగా మారుతోంది. జాతీయ ప్రయోజనాల గురించి ఆలోచించే పార్టీలు బిల్లుకు మద్దతు ఇస్తాయని ఎన్డీఏ నేతలు లెక్కలు వేసుకుంటున్నారు. 2027లో ఎన్నికలు జరిగితే 2032లో టెన్యూర్ ముగింపు. లోక్ సభతో పాటే ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు ఈ జమిలితో పదవీకాలానికి వచ్చిన ఇబ్బంది ఏమీ లేదు. కానీ వెనకా ముందు ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లోనే పరిస్థితి మారబోతోంది. అంటే 2026, 2027, 2028లో జరిగే రాష్ట్రాల అసెంబ్లీలు ఐదేళ్లు ప్రశాంతంగానే ఉంటుంది. ఆ తర్వాతే కథ మారుతుంది. అంటే 2027లో అసెంబ్లీ ఎన్నికలు జరిగితే.. ఆ టెన్యూర్ 2032లో ముగుస్తుంది. అంటే 2034లో జమిలి వస్తే.. రెండేళ్లకే పదవీకాలం ముగిసిపోతుంది.

అంటే 2032లో ఎలక్షన్ జరిగితే 2034లో డిజాల్వ్ కావాల్సిందే అన్న మాట. సో అక్కడ కొంచెం ఇబ్బందికర పరిస్థితులు ఉంటాయి. ఇక 2033లో రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు నిర్వహించాల్సి వస్తే అప్పుడు ఏం చేస్తారన్నది ఇంట్రెస్టింగ్ గా మారుతోంది. ఆపద్ధర్మ సీఎంగా ప్రకటించి ఏడాది కొనసాగిస్తారా.. లేదంటే రాష్ట్రపతి పాలన విధిస్తారా అన్నది కీలకంగా మారింది. ఎందుకంటే ఏడాది వ్యవధిలోనే రెండుసార్లు ఎన్నికలు అంటే ఖర్చు భారమే. ఓటర్లకు కూడా ఇబ్బందికరమే. యూపీ, పంజాబ్, మణిపూర్, గోవా ఎన్నికలు. 2027లో గుజరాత్, హిమాచల్, ఉత్తరాఖండ్, యూపీ, పంజాబ్, మణిపూర్, గోవాలో ఎన్నికలు ఉన్నాయి. వీటి టెన్యూర్ 2032లో ముగుస్తుంది. అంటే రెండేళ్ల కోసం మళ్లీ ఇక్కడ ఎలక్షన్ జరపాల్సి ఉంటుంది. ఇక 2028లో రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్ గఢ్, తెలంగాణ, మిజోరాంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. 2033 వరకు టెన్యూర్ ఉంటుంది. ఆ తర్వాత ఈ అసెంబ్లీ పదవీకాలాన్ని ఏడాది పాటు అంటే 2034లో జరగబోయే జమిలి ఎన్నికల వరకు పొడగించే అవకాశం ఉంటుంది. ఆపద్ధర్మ ప్రభుత్వాన్ని కంటిన్యూ చేసే ఛాన్స్ ఉంది. అసోం, కేరళ, తమిళనాడు, బెంగాల్ కు మూడేళ్ల పదవీకాలం దొరకనుంది. సో రాష్ట్రాల్లో పరిస్థితులు పూర్తిగా మారుతాయి. ఈవీఎంలు పెంచుకోవాల్సిన అవసరం. పార్లమెంటులో బిల్లును ఆమోదించడానికి విస్తృతమైన చర్చ అవసరం. రాజ్యాంగం, చట్టాలు, రూల్స్ అన్నీ ఓకే అయ్యాక అప్పుడు మరో సవాల్ మొదలవుతుంది. లాజిస్టిక్, ఆర్థిక సవాళ్లు ఎదురవుతాయి. కేంద్ర ఎన్నికల సంఘం ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ల సంఖ్యను రెట్టింపు చేసుకోవాలి. అలాగే ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడానికి మౌలిక సదుపాయాలను అప్‌గ్రేడ్ చేయాలి.. జమిలితో జవాబుదారీతనం తగ్గుతుందన్న వాదన. సో ఓవరాల్ గా చూస్తే.. చిన్న, ప్రాంతీయ పార్టీలు.. జాతీయ పార్టీలతో పోటీ పడలేవని దీనివల్ల వాటి రాజకీయ ప్రాతినిధ్యం తగ్గే అవకాశం ఉందంటున్నారు. ఎన్నికలు తరచూ జరగడం వల్ల ప్రభుత్వాలు ప్రజలకు జవాబుదారీగా ఉంటాయని, కానీ జమిలి ఎన్నికల వల్ల ఈ జవాబుదారీతనం తగ్గుతుందని ప్రతిపక్ష పార్టీలు వాదిస్తున్నాయి. ప్రభుత్వాలు నడిపే పార్టీలకు భయం లేకుండా పోతుందంటున్నాయి. సో జమిలి బిల్లుపై ఏర్పాటైన జేపీసీ ఛైర్మన్ పీపీ చౌదరి నేతృత్వంలోని 39 మంది సభ్యుల ప్యానెల్ రాబోయే రెండున్నరేళ్లలో అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు వెళ్లి మరింతగా సంప్రదింపులు పూర్తి చేయబోతోంది. అంటే జమిలికి వ్యతిరేకంగా ఉన్న పార్టీలను ఒప్పించే లక్ష్యంతో ఉన్నారు.

## బేసిన్లపై బేసిక్ నాలెడ్జీ లేని రేవంత్ రెడ్డి

బనకచర్ల ఏ బేసిన్లో కడుతున్నారో తెలియదు. రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నట్లని ప్రశ్నించారు. బనకచర్ల ప్రాజెక్టు మీద ఆంధ్రప్రదేశ్ ఆరు నెలల నుండి పనిచేస్తుంటే, కేంద్ర ప్రభుత్వానికి ఉత్తరాల రాస్తూ కేంద్ర ఆర్థిక మంత్రిని కలుస్తూ కేంద్ర జల మంత్రిని కలుస్తూ ఆంధ్రప్రదేశ్ ముందుకు పోతుంటే అమాయకంగా ముఖ్యమంత్రి అడుగుతారు బనకచర్ల ఏ బేసిన్లో ఉందని. నీకు ఎంత కమిట్మెంట్ ఉందో నీకు ఎంత సిన్సియార్టీ ఉందో ఆరు నెలల నుంచి నువ్వు ఎంత శ్రద్ధ పెట్టినావో నిన్న బయటపడ్డది. ఆంధ్ర దోపిడీ అడ్డుకొని తెలంగాణ పొలాలకు నీళ్లు పారియ్యి ముఖ్యమంత్రి అంటే, అక్రమ ప్రాజెక్టును ఆపవయ్యా రేవంత్ రెడ్డి అంటే అది చేతగాక అడ్డు అదుపు లేకుండా అబద్ధాల ప్రవాహాన్ని ముఖ్యమంత్రి పారించారు. అసలు విషయం మాట్లాడమంటే మొత్తం విషయాన్ని పక్క తోవ పట్టించారు. రేవంత్ రెడ్డి కుసంస్కారి. వదులుబోతు. ఉద్యమాల నుంచి మేము వచ్చినం. నీలాగా అడ్డమైన తొక్కులు తొక్కుతూ రాలేదు. దేవాదుల కూడా గోదావరి బేసిన్ కదా అని కొత్తగా అడుగుతున్నాడు. బనకచర్ల ఏ బేసిన్ లో ఉంది అంటడు. బూతులు తెలుసుకున్నంత సులువు కాదు బేసిన్ ల గురించి తెలుసుకోవడం. అజ్ఞానం బయట పెట్టుకుని రాష్ట్ర ముందు పరువు తీసుకుని నిన్న నువ్వు. ఆయన సలహాదారుడు ఆదిత్యా దాస్ బనకచర్ల ప్రకాశం జిల్లాలో ఉంది అంటాడు. అది ఉన్నది నంద్యాల జిల్లాల్లో. ముఖ్యమంత్రి అట్లంటే ఆయన సలహాదారుడు అంతకంటే గొప్ప ఘనుడుగా ఉన్నాడు. మాట్లాడితే నల్లమల్ల బిడ్డ అంటాడు. తొక్కుకుంటా వచ్చిన అంటడు.

నల్లమల్ల తెలంగాణ కిందికి వస్తదా ఆంధ్ర కిందికి వస్తదా అంటాడు. నల్లమల్ల బిడ్డ కాదు వెకిలి మాటలే వెర్రిబిడ్డ రేవంత్ రెడ్డి. రేవంత్ రెడ్డిలో విషయం తక్కువ విషం ఎక్కువ. బనకచర్ల విషయంలో మొద్దునిద్ర లేపింది బిఆర్ఎస్ పార్టీ. నేను రెండు సార్లు ప్రెస్ మీట్ పెట్టి వాయిస్తే పాత డేట్లు వేసి ఉత్తరాలు విడుదల చేశారు. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడకుండా రాజకీయ వేదికగా మార్చిండని అన్నారు. బనకచర్ల ను ఆపడానికి ప్రయత్నం చేయలేదు బనకచర్లను గ్రీన్ సిగ్నల్ ఇచ్చావు. గోదావరిలో వెయ్యి, కృష్ణాలో 500 టిఎంసీలు ఇచ్చి ఎంతైనా తీసుకుపో అంటాడు. మీ అయ్యా జాగిరా. నువ్వేమైనా రాజువా. నువ్వు ఎలా చెబుతావు. ఇది డెమొక్రటిక్ ప్రభుత్వం. స్టేట్ ఆఫ్ తెలంగాణ. హూ ఆర్ యు టెల్ లైక్ దట్. మీ మూర్ఖత్వం వల్ల రాష్ట్రం నష్టపోయే ప్రమాదం ముందు రేవంత్ రెడ్డి తెలియకపోతే తెలుసుకొని మాట్లాడు. నిన్నటి ప్రెజెంటేషన్ లోనే సుబ్రమణ్య ప్రసాద్ స్పష్టంగా చెప్పాడు.

చంద్రబాబును అడుక్కునే బుద్ధి పోతలేదు. చంద్రబాబు దయా దక్షిణాల మీద బతికే బుద్ధి పోతలేదు. చంద్రబాబు ఇచ్చేది ఏంది వెయ్యి టీఎంసీలు. తెలంగాణ రాష్ట్రానికి ఆల్రెడీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోనే 968 టీఎంసీలు కేటాయిస్తూ జీవోలు ఇచ్చారు కెసిఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ 968 లో 946 టీఎంసీలకు అన్ని అనుమతులు సాధించాము. చంద్రబాబు ఎవడు ఇచ్చేది? మనకు అనుమతులు వచ్చాక. అంటే బనకచర్ల కట్టుకో అనే అర్థం. గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నవా. సోయి ఉంది మాట్లాడుతున్నావా లేదా? కేసీఆర్ జల శక్తిమంత్రికి రాసిన లేఖలో.. గోదావరిలో 968 TMC మాకు కేటాయించారు, 3000 TMC నీళ్లు సముద్రంలో కలుస్తున్నాయి అందులో 1950 tmc మాకు కావాలి అని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి మాత్రం వేయి ఇచ్చి మొత్తం తీసుకో అంటున్నాడు. కెసిఆర్ 968, 1950 మా లెక్క అంటున్నాడు. ఎవరు ఏపీకి దాసోహం అవుతున్నారు. రేవంత్ రెడ్డి ఈ రికార్డు తెప్పించి చూసుకో. కృష్ణ విషయంలోనూ అదే అజ్ఞానం. ఆ జిల్లాలో పుట్టి కృష్ణ నదిపై అవగాహన లేకపోవడం దారుణం. ముఖ్యమంత్రి పక్కన పెట్టు జడ్పిటిసి ఎమ్మెల్యేగా చేసినావు కదా. అందులో కూడా 500 టిఎంసి ఇచ్చి మొత్తం నీళ్లు తీసుకో అంటడు. రేవంత్ రెడ్డి చేసిన ద్రోహానికి ఉరి తీసిన తప్పులేదు. కెసిఆర్ గారు తెలంగాణ కోసం, నీళ్ల కోసం ఎంతో పోరాటం చేశారు. కెసిఆర్ పాదయాత్ర తర్వాత అప్పటి దిగివచ్చి ఎడమ కాలువ లిఫ్టులు కూడా కుడి కాలువలే ప్రభుత్వమే మెయింటైన్ చేస్తున్నది. అది పోరాడి సాధించిన వ్యక్తి కేసీఆర్. అణువణువు క్షణక్షణం నీళ్ల కోసం తపించిన వ్యక్తి కేసీఆర్. 750 టీఎంసీల నీళ్ళు రావాలని బ్రిజ్లేస్ కుమార్ ట్రిబ్యునల్ ముందు రాష్ట్రం తరఫున వాదించాం. సెక్షన్ 3 కోసం పోరాడిందు కేసీఆర్. కృష్ణాలో తాత్కాలిక ఒప్పందం ప్రకారం మనకు 299 టీఎంసీలే వచ్చాయి. అది ఈ కాంగ్రెస్ దరిద్రం వలనే. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణలో ప్రాజెక్టులు కట్టకపోవడం వల్ల నీటి కేటాయింపులు చేయకపోవడం వల్ల నిర్ణయం జరిగింది. ఆ పాపం కాంగ్రెస్దే. న్యాయమైన వాటా కోసం సుప్రీం వెళ్ళారు. 763 tmc నీళ్ళు రావాలని విధించాలని లాయర్లకు సూచించారు. పోలవరం ద్వారా మళ్ళించే 80 tmc లో 45 రావాలని కూడా చేర్చారు. దాని ప్రకారం 75% డిపెండబిలిటీ కింద 555 tmc, 65 డిపెండబిలిటీ కింద 43 tmc , average కింద 120 tmc, వాటర్ డైవర్షన్ కింద 45 టీఎంసీ అన్ని కలిపి 763 టీఎంసీలు కృష్ణా బేసిన్లో తెలంగాణకు రావాలని ట్రిబ్యునల్ ముందు అఫిడవిట్ ఫైల్ చేసింది. మీరు చెబుతున్నది ట్రిబ్యునల్ ను ఎఫెక్ట్ చేయదా? 500 చాలు అని ఎలా అంటావు. మన వాదనకు విలువ ఉంటదా? బేసిక్ నాలెడ్జ్ లేకుండా ఎందుకు మాట్లాడుతున్నావని నిలదీసారు.

## జూబ్లీహిల్స్ లో గెలుస్తా...

కాంగ్రెస్ పార్టీకి ఎంతో నమ్మకంగా ఉన్న తనకు ఏఐసిసి అధ్యక్షురాలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కేసి వేణు గోపాల్ ఆశీస్సులు ఉన్నాయని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి గడిచిన ఏడాదిన్నర కాలంగా పని చేస్తున్నామని, ఇప్పటికీ పలుమార్లు బూత్ స్థాయి లో, డివిజన్ స్థాయిలో సమావేశాలు సైతం నిర్వహించామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సహకారంతో తాను జూబ్లీహిల్స్ నియోజకవర్గం టికెట్ తెచ్చుకొని, గెలిచి రాహుల్ గాంధీ కి బహుమతిగా అందిస్తామని అన్నారు. నాంపల్లీ నాయకుడు ఫిరోజ్ ఖాన్, ఇర్ఫాన్ అజీజ్, ఫహీమ్ కురేషీ పేర్లు కూడా వినిపిస్తున్నాయి. ప్రస్తుతం తెలంగాణ కేబినెట్ లో ఒక్క మైనార్టీ మంత్రి కూడా లేరు. మైనార్టీ ఎమ్మెల్యే కూడా లేరు. జూబ్లిహిల్స్ నుంచి మైనార్టీ నేతకే చాన్స్ ఇవ్వనున్నారు. ఈ సారి మజ్లిస్ మద్దతు కూడా లభించడం ఖాయం కావడంతో ఇక్కడ గెలిచే వారికి మంత్రి పదవి వస్తుందని భావిస్తున్నారు. అందుకే పోటీ మరింత తీవ్రంగా ఉంది.

# పేదవాడి కలను బొమ్మలకే పరిమితం చేశారు





**జయభేరి, తుర్కపల్లి, జూన్ 19 :**

గత ప్రభుత్వం పేదవాడి కలను బొమ్మలకే పరిమితం చేశారని తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార ,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల మంజూరి ఉత్తర్వుల పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని సభ అధ్యక్షుడు ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్లు ఐలయ్య తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 227 మంది లబ్ధిదారులకు ప్రొజెటింగ్ పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాటల మాంత్రికుడు గత సీఎం కేసీఆర్ వాసాలమర్రిని దత్తత తీసుకొని ఆగం చేశారని అన్నారు. ఈనెల ఆరవ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆలేరు నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వాసాలమర్రి గ్రామ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకురావడంతో గత ప్రభుత్వంలో మాజీ సీఎం వాసాలమర్రి గ్రామాన్ని దత్తత తీసుకొని ఆగం చేశారని ,ఆ గ్రామాన్ని అభివృద్ధి చేయాలని కోరడంతో గ్రామంలో ఉన్న లబ్ధిదారులందరికీ, పేదవారికి చిరకాల కోరిక తీర్చడానికి ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చి కల నెరవేర్చడం జరిగిందని అన్నారు. అర్ధాంతరంగా నిలిచిపోయిన స్కూల్ భవనాలను సిసి రోడ్లను పూర్తి చేస్తామని అన్నారు.

ఎంతమంది అర్హులున్న అందరికీ ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామని అన్నారు. ఆనాటి సీఎం మోసం చేసిన విషయం అందరికీ తెలుసని వాసాలమర్రి దత్తత తీసుకొని గ్రామాన్ని రోల్ మోడల్ గా చేస్తానని అదేవిధంగా రాష్ట్రాన్ని కూడా అభివృద్ధి చేస్తానని అన్నారని గ్రామాన్ని అభివృద్ధి చేయనోడు రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధి చేస్తారని అన్నారు .ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బొమ్మను చూపించి ఓట్లు వేయించుకొని పేదవాడి కలను బొమ్మలకే పరిమితం చేశారని అన్నారు. చివరికి ఒక చిన్న గ్రామానికి కూడా ఒక ఇల్లు కట్టించలేక పోయాడని అన్నారు .ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని ఎనిమిది లక్షల పంతొమ్మిది వేల కోట్ల అప్పుల రాష్ట్రంగా మార్చారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నెలకు 6500 కోట్లు అసలు, మిత్తి కడుతున్నామని అన్నారు. 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళలకు ఆర్టీసీ బస్సు ఉచితం, 500 కే సిలిండర్, 10 లక్షల ఆరోగ్య శ్రీ బీమా పథకం, పేదవాడికి సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందని అన్నారు. పేదింటి విద్యార్థులకు 40% మిస్ చార్జీలు, 200 శాతం కాస్మటిక్ చార్జీలను పెంచినట్లు తెలిపారు. తెలంగాణ లో 22,500 కోట్ల తో మొదటి విడత నిధులను మంజూరు చేసి 20 లక్షల ఇళ్లను కట్టడమే లక్ష్యమని అన్నారు. 400 నుండి 600 చదరపు గజాల్లో నిర్మించుకోవాలని నాలుగు విడతల్లో ఐదు లక్షల రూపాయలను అందజేయనున్నట్లు తెలిపారు। రాష్ట్రం ఆర్థిక పరిస్థితి బాగోలేకున్న పేదోడి ఇంటికలను సహకారం చేయాలని ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు తెలిపారు. ధరణి తీసుకువచ్చి రాష్ట్రాన్ని గత ప్రభుత్వం ఆగం చేసిందని ప్రజలు ఆగం కావద్దని భూభారతి చట్టంతో అందరికీ పూర్తి భద్రత, న్యాయం 2025 చట్టాన్ని తీసుకురావడం జరిగిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని ఇది ఒక అద్భుతమైన చట్టమని మీ సమస్యలను మీ గ్రామానికి వచ్చి పరిష్కరించే చట్టం చుట్టం లాంటిదని అన్నారు. తప్పులను ఒప్పులు గాను, ఒప్పులను తప్పులు గాను సోషల్ మీడియా ద్వారా చిత్రీకరిస్తూ కోట్లాది రూపాయలు కొల్లగొట్టిన గత పాలకులు మళ్లీ మాయమాటలతో నీతి సూక్తులు చెబుతూ పచ్చి మోసం చేసేందుకు ప్రజల వద్దకు వస్తున్నారని వారిని తరిమి కొట్టాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉందని జాగ్రత్తగా ఉండాలని మంత్రి సూచించారు.

ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి,సన్న బియ్యం పథకాలు అమలు చారిత్రాత్మకమైన నిర్ణయం అని, ఎన్నికల ముందు ఇచ్చిన పథకాలతో పాటు ప్రజా శ్రేయస్సు కోసం మరిన్ని అమలు చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెనకాడ బోదన్నారు. ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ ఒక్కొక్కటిగా సరిచేసుకుంటూ ప్రజా ప్రభుత్వంగా కొనసాగుతున్న కాంగ్రెస్ పాలనలో ప్రతి పథకం గడపలోకి తెచ్చే బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్నట్లు గుర్తు చేశారు. 6000 మంది సర్వేయర్ల ఏర్పాటు చేస్తూ వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి భూ సమస్యలను పరిష్కరించేందుకు తక్షణమే 1000 మంది సర్వేయర్లను ఏర్పాటు చేసి రైతుల క్షేమం కోసం అద్భుత నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. త్వరలో అన్ని మండలాలకు సర్వేయర్ల నియామకం జరగనుందని అన్నారు. ఇందిరమ్మ పాలనలో పేదవాడి అన్ని రకాల సమస్యలను పరిష్కారం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కంకణ బద్ధులై ఉన్నారని మంత్రి పొంగులేటి వివరించారు. పేద బడుగు బలహీన వర్గాలకు రైతులకు అన్ని విధాలుగా ఆదుకుంటూ వెన్నంటి ఉంటుందని అన్నారు



**శవాల మీద పేలాలు ఏరుకునే రాజకీయం చేస్తు-న్నారు. ప్రభుత్వ విప్**

గత ప్రభుత్వం పదేళ్లలో ఏ ఒక్క పేదవాడికి ఒక్క ఇల్లు నిర్మించలేదని, ప్రతిపక్షాలు చిల్లర రాజకీయాలు తెలియడంతో పాటు శవాల మీద పేలాలు చేరుకునే రాజకీయం చేస్తున్నారని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. వాసాలమర్రిలో ఆయన మాట్లాడుతూ వాసాలమర్రి గ్రామానికి కేసీఆర్ చేసిన గాయానికి సీఎం రేవంత్ రెడ్డి మందు పెడుతున్నారని అన్నారు. వాసాలమర్రిని బంగారు వాసాలమర్రిగా చేస్తానని బంగాళాఖాతంలో పడేశారని అన్నారు. మూఢనమ్మకాల పిచ్చోడు చేసిన పనికి గ్రామమంతా బలైపోయిందని అన్నారు. గ్రామంలో అభివృద్ధి తో పాటు అర్హులందరికీ ఇందిరమ్మ ఇండను ఇస్తామని అన్నారు. ఈరోజు లబ్ధిదారులకు ఉత్తర్వుల పత్రాలను అందజేయడం సంతోషంగా ఉందని, నాలుగు నెలల్లో ఇండ్లను పూర్తి చేసుకోవాలని అన్నారు. గత ప్రభుత్వంలో గ్రామాల్లో ఒక్క డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కూడా ఇవ్వలేదని అన్నారు.

రాష్ట్రంలో 4 లక్షల 50 వేల మందికి ఇండ్లను ప్రభుత్వం అందజేస్తుందని, అందులో 3500 ఇండ్లను ఆలేరు నియోజకవర్గం కేటాయించడం జరిగిందని అన్నారు. వాసాలమర్రి గ్రామానికి 227 ఇండ్లను ప్రత్యేకంగా మంజూరు చేయడం జరిగిందని అన్నారు. విద్యార్థులను, నిరుద్యోగులను అందరిని గత ముఖ్యమంత్రి ఆగం చేశాడని గ్రామంలో స్కూలు, ఇండ్లను కూలగొట్టి ఫామ్ హౌస్కే పరిమితమైనాడని అన్నారు. యాదగిరిగుట్ట లో రోడ్డు బాధితులకు, ఆటో డ్రైవర్లకు ఎలాంటి ఉపాధి కల్పించలేకపోయారని అన్నారు. గత ప్రభుత్వంలో వాసాల మరిలో 450 ఏళ్లకు పత్రాలు ఇచ్చారు కానీ ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నియోజకవర్గానికి 1500 కోట్లతో అభివృద్ధి పనులు తెస్తే ప్రతిపక్ష నాయకులు ఓర్వలేక పోతున్నారని అన్నారు. గంధమల్ల గ్రామంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. ఐదు సంవత్సరాల్లో ఏ ఊర్లో ఇల్లు లేని వాళ్లు ఉండొద్దని ఇందిరమ్మ పాలన లక్ష్యమని అన్నారు. ఆలేరును రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని కోరారు.

ముఖ్యమంత్రి ఉన్నంతవరకు తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రతిపక్ష నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తూ, చిల్లర మాటలు మాట్లాడుతూ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. కెసిఆర్ పాలన వాసాలమర్రి గ్రామమే నిదర్శనమని అన్నారు. గత ప్రభుత్వం మాటల ప్రభుత్వమే కాని చేతల ప్రభుత్వం కాదని అన్నారు. రైతులందరికీ రైతు భరోసా అందజేస్తామని ఎలాంటి సమస్యలు ఉన్న అధికారులను సంప్రదించాలని అన్నారు. పది ఏళ్లలో చేయని అభివృద్ధిని 18 నెలల్లో చేస్తుంటే ప్రతిపక్ష నాయకులు ఓర్వలేక అసూయ పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి ,జిల్లా కలెక్టర్ హనుమంతరావు ,అడిషనల్ కలెక్టర్లు వీరారెడ్డి ,భాస్కరరావు, ఆర్డిఓ కృష్ణారెడ్డి, మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, తాసిల్దార్ దేశ నాయక్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, అన్ని శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కొమురవెల్లి మల్లన్న దర్శనం చేసుకున్న కనకయ్య కుటుంబం

**జయభేరి, గజ్వేల్, జూన్ 19 :**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అక్కరం గ్రామానికి చెందిన బూడిగే కనకయ్య కూతురి పుట్టిన రోజు సందర్భంగా కొమురవెల్లి మల్లన్న స్వామి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే వేద పండితులు ఆశీర్వచనం చేశారు. కూతురు ఎల్లవేళలా సుఖ సంతోషాలతో ఆయు ఆరోగ్యాలతో ఆ దేవుడి దీవెనలు ఉండాలని వారు దీవించారు.

# రైతు భరోసా నిధుల విడుదల



**జయభేరి, మేడ్చల్ :**

రైతు భరోసా పథకం ద్వారా అన్నదాతకు అండగా ఉంటూ ఆర్థిక చేయూతను నందిస్తున్నది తెలంగాణ ప్రభుత్వం అని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయాధికారి చంద్రకళ ఒక ప్రకటనలో తెలిపారు. రైతు భరోసా పథకం ద్వారా గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లో 4624 మంది రైతుల ఖాతాలలో 3.18 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగిందని ఆమె తెలిపారు. విడతల వారిగా రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా నిధులు పడతాయని, వ్యవసాయానికి పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ పెంపొందించేందుకు రైతు భరోసా ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. వానాకాలం సాగు ప్రారంభానికి ముందే ప్రభుత్వము రైతు భరోసా నిధులు అందించడం పై అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# యువత అన్ని రంగాల్లో రాణించాలి

- జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు రమావత్ హిమావంత్ కుమార్



**జయభేరి, కొండమల్లేపల్లి :**

యువత అన్ని రంగాల్లో రాణించాలని బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు రమావత్ హిమావంత్ కుమార్ అన్నారు. గురువారం కొండమల్లేపల్లి పట్టణంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు బహుమతులు బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు రమావత్ హిమావంత్ కుమార్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... క్రీడలతో శరీర దృఢత్వం పెంపొందుతుంది అని ఆయన అన్నారు. జిల్లాస్థాయిలో క్రీడలలో రాణించాలని ఆయన సూచించారు.

# ఆల్ ఇండియా బైక్ రైడ్ చేసి వచ్చిన అజీస్ కి ఘనంగా సన్మానం



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ ఆలిండియా బైక్ రైడ్ చేసి తన సొంత గ్రామమైన దేవరకొండకు విచ్చేసిన అజిస్ కి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనమునందు అజిస్ కి అధ్యక్షుడు NVT, కొండ్ర సుజిత్ సభ్యులతో కలిసి శాలువాలతో సత్కరించి విజయవంతంగా తిరిగి వచ్చినందుకు శుభాకాంక్షలు తెలియజేసినారు. అనంతరం అధ్యక్షుడు NVT మాట్లాడుతూ ఏప్రిల్ 18న ఆల్ ఇండియా బైక్ రైడ్ మొదలుపెట్టి 27,000 వేల కిలోమీటర్లు తెలంగాణ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దాదాపు అన్ని రాష్ట్రాలు తిరిగి దాని యూట్యూబ్ లో సంచలనం సృష్టించాలని అనుకోవడంతో పాటు ఆల్ ఇండియా బైక్ రైడ్ నిర్వహించి దేవరకొండ పట్టణానికి ఎంతో పేరు తెచ్చిన అజిస్ నీ మెచ్చుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ క్రీడాకారులకు కళాకారులకు ఎప్పుడు అండగా ఉంటుందని ఈ సందర్భంగా వారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, నాగసింహం ,రుద్ర కృష్ణ, మల్లేష్, శ్రీను, అంజరావన్, ఆరిఫ్, జోయల్, బబ్లు, అఖిల్, నవీన్, ప్రశాంత్, గురుజిత్, కమలేష్ ,మిన్ను, కార్తీక చారి, విక్కీ, కిట్టు, నిఖిల్, చరణ్, చక్రపాణి ,చందు, షాబాజ్, విజెర్, రేహాన్, షోయల్ ,రాజగోపాల్, ప్రవీణ్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# ఆటవీ అధికారులపై తిరగబడ్డ రైతులు

**జయభేరి, ఆసిఫాబాద్:**

కొమురం బీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో అటవీశాఖ అధికారులు దౌర్జన్యం చేసారంటూ రైతులు తిరగబడ్డారు. ఈ నేపథ్యంలో కాగజ్ నగర్ మండలం అంకుశపూర్ గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. వ్యవసాయ పనులు చేసుకుంటున్న శంకర్ అనే రైతుకు చెందిన ట్రాక్టర్లను అటవీశాఖ అధికారులు అడ్డుకున్నారు. రిజర్వు ఫారెస్టులో వ్యవసాయ పనులు చేయడంపై అటవీ శాఖ అధికారుల అభ్యంతరం వ్యక్తం చేసారు. రైతు శంకర్ కు మద్దతుగా వచ్చిన గ్రామస్తులకు, అటవీశాఖ అధికారులకు మధ్య వాగ్వాదం జరిగింది. తన భూమికి సంబంధించి రెవెన్యూ పట్టా ఉన్నప్పటికీ అధికారులు అడ్డుకోవడం పై రైతు శంకర్ ఆగ్రహం వ్యక్తం చేసాడు. మేము 60 ఏండ్ల నుండి భూమి సాగు చేస్తున్నామని.. మాకు రైతు బంధు కూడా పడుతుందని అప్పుడు మమ్మల్ని ఎవరు ఆడుకోలేదని ఇప్పుడు ఎందుకు ఇలా చేస్తున్నారని రైతుల ఆవేదన...



# షర్మిల ఫోన్ ఎవరు టాపింగ్ చేస్తారు

**జయభేరి, విజయవాడ, జూన 19:**

తెలంగాణలో ప్రకంపనలు సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం.. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో కలకలం సృష్టిస్తోంది. ఈ అంశంలో ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపుతున్నాయి. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ జరిగింది నిజమేనన్న షర్మిల.. కేసీఆర్, జగన్ కలిసే ఆ ఇన్ఫర్మేషన్‌ను షేర్ చేసుకున్నారని ఆరోపించారు. తన ఫోన్‌ను, తన భర్త ఫోన్‌ను ట్యాప్ చేశారని చెప్పారు. గుంటూరు జిల్లా తాడేపల్లిలో జరిగిన మీడియా సమావేశంలో ఈ వ్యాఖ్యలపై మాజీ సీఎం, వైఎస్ఆర్ కాంగ్రెస్ అధినేత వైఎస్ జగన్ స్పందించారు. షర్మిల ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై తొలిసారి స్పందించారు వైసీపీ అధినేత జగన్. వైఎస్ షర్మిల ఫోన్ ట్యాపింగ్ చేశారో.. లేదో.. తనకు తెలియదన్నారు. గతంలో తెలంగాణ రాజకీయాల్లో షర్మిల యాక్టివ్‌గా ఉన్నారు. అందుకే చేసి ఉంటారేమో అన్న అనుమానం వ్యక్తం చేశారు. తెలంగాణ వ్యవహారంతో తనకు సంబంధం లేదని వైఎస్ జగన్ తేల్చి చెప్పారు.

# నిజమైన లబ్ధిదారులకు ఇండ్లను మంజూరు చేయాలి

**జయభేరి, తుర్కపల్లి, జూన్ 19 :**

రాష్ట్రంలో నిజమైన లబ్ధిదారులకు ఇండ్లను మంజూరు చెయ్యాలని రాష్ట్ర బిజెపి ఎస్టీ మోర్చా అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్ నాయక్, జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ లు అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం బిల్యా నాయక్ తండ లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పరిపాలన పూర్తయిన సందర్భంగా వికసిత్ భారత్ అమృతకాలం రచ్చబండ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులు ఎక్కువగా ఉన్నందున నరేంద్ర మోడీ ప్రభుత్వం ఒక లక్ష ఇండ్లను తెలంగాణకు కేంద్రం మంజూరు చేసిందని ఒక్కొక్క ఇంటికి రెండు లక్షల 75 వేలు కేటాయించిందని, వాటినే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం వాళ్లు ఇచ్చినట్లు ప్రగల్భాలు పలుకుతున్నారని అన్నారు. నిజమైన లబ్ధిదారులకు ఇవ్వకుండా వారి కార్యకర్తలకే ఇస్తున్నారని రాష్ట్రంలో అసలైన లబ్ధిదారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గిరిజనుల కోసం ప్రధాని దేశంలో సుపరిపాలన ఆర్థిక సంస్కరణలు విద్యారంగా అభివృద్ధి డిజిటల్ ఇండియా గిరిజన అత్యున్నత కోసం అనేక పథకాలు దేశంలో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నారని అన్నారు .పేద వర్గాలకు ఇండ్లు పసల్ బీమా యోజన పీఎం కిసాన్ యోజన, సమ్మక్క సారల గిరిజన యూనివర్సిటీ, ఉజ్వల 14 15 ఫైనాన్స్ ద్వారా గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్చార్జ్ బానోతు నరేందర్ నాయక్, గిరిజన మోర్చా అధికార ప్రతినిధి భూక్య నరేష్‌నాయక్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు కిషన్ నాయక్, మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర నాయకులు ఏసి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, చిరిగే శ్రీనివాస్, తార్య నాయక్, మాలోతు వినోద్ నాయక్, బానోతు శత్రు నాయక్, మాలోతుర రమేష్‌నాయక్, రాము నాయక్ పాల్గొన్నారు.




# నటి రమ్యశ్రీపై దాడి

**జయభేరి, హైదరాబాద్, జూన్ 19:**

టాలీవుడ్ నటి రమ్యశ్రీ, ఆమె సోదరుడిపై హైదరాబాదులో దాడి జరిగింది. సంధ్యా కన్వెన్షన్ పక్కన ఉన్న ఎఫ్సీఐ కాలనీ లేఔట్ కు సంబంధించి హైడ్రా మార్కింగ్ చేయడం వావాదానికి దారి తీసింది. హైడ్రా అ ధికారులు మార్కింగ్ చేస్తుండగా వీడియో తీసిన రమ్యశ్రీ, ఆమె సోదరుడు ప్రశాంతపై దాడి జరిగింది. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో రహదారిని అనుకుని ఉన్న ఫర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎంప్లాయిస్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లేఔట్ లో సంధ్య కన్వెన్షన్ ఆక్రమణలను హైడ్రా అధికారులు నెల రోజుల కిందట తొలగించారు. పర్మిషన్ లేకుండా నిర్మించిన ఒక మినీ హాల్ రెండు షెడ్లు, కొన్ని గదులను హైడ్రా కూల్చివేసింది. అయితే సంధ్య కన్వెన్షన్ ఓనర్ శ్రీధర్ రావు ఎఫ్ సి ఐ లేఔట్ లో రోడ్లు పార్కుల ఆనవాళ్లు లేకుండా చేశారని ప్లాట్ యజమానులు హైడ్రా కమిషనర్ రంగనాథ్ దృష్టికి తీసుకెళ్లారు.ప్లాట్ యజమానుల వినతి మేరకు శేరిలింగంపల్లి టౌన్ ప్లానింగ్ అధికారులు, హైడ్రా అధికారులు మంగళవారం నాడు ఎఫ్‌సీఐ లేఔట్లలో రహదారుల గుర్తింపు పనులు చేపట్టారు. లైన్లు మార్కింగ్ చేస్తుండగా లేఔట్‌లో ఓ ప్లాట్ యజమాని అయిన రమ్యశ్రీ, ఆమె సోదరుడు ప్రశాంత్‌తో కలిసి తమ ఫోన్లో వీడియో తీశారు. అనంతరం మధ్యాహ్నం లంచ్‌కు వెళ్తున్న సమయంలో రమ్యశ్రీ, ఆమె సోదరుడ్ని కొందరు అడ్డుకున్నారు. వీడియోలు ఎందుకు తీశారంటూ వారి వద్ద ఉన్న ఫోన్ లాక్కునేందుకు చూడగా, అడ్డుకున్న ప్రశాంత్‌ను నిందితులు కొట్టారు. ఏ తప్పు లేకున్నా తమపై దాడి చేసిన సంధ్య కన్వెన్షన్ యజమాని శ్రీధర్‌రావు అనుచరులపై చర్యలు తీసుకోవాలి గచ్చిబౌలి పోలీసులకు నటి రమ్యశ్రీ ఫిర్యాదు చేశారు. వీరి మధ్య గొడవపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. పోలీసులు బందోబస్తు నడుమ అధికారులు లేఔట్ రోడ్ల మార్కింగ్ చేశారని, అధికారుల సమక్షంలో గొడవ జరగలేదని తెలిపారు.



## కనులు పండుగగా శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ ఆలయ ద్వితీయ వార్షికోత్సవం

**జయభేరి, పరవాడ:**

అనకాపల్లి జిల్లా పరవాడ మండలం, నాయుడుపాలెం, ముత్యాలమ్మపాలెం పంచాయతీల పరిధిలో గల హనుమాన్ నగర్ , సమ్మంగిపాలెం, జాలరి పేట, మంగప్పయ్యగారిఊరు , కోరింగిపాలెం పంచ గ్రామాల ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి ద్వితీయ వార్షికోత్సవం గురువారం కన్నుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, యజ్ఞం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు భారీ ఎత్తున అన్నసమారాధన నిర్వహించారు. సాయంత్రం ఆలయ ప్రగణంలో భజన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయుడుపాలెం సర్పంచ్ కుండ్రాపు వరలక్ష్మి సీతారామయ్య, ఎంపిటిసి కూండ్రపు శ్రీరామ్మూర్తి , ఆలయ కమిటీ సభ్యులు, లాలం అప్పలనాయుడు, సమ్మంగి సోమేశ్వరరావు,ఒలిశెట్టి అప్పలరాజు, కిలపర్తి అప్పలనాయుడు, ఈరుగుల ప్రసాద్ కణితి సోమేష్ , సమ్మంగి అప్పు, సమ్మంగి అప్పలరాజు, సమ్మంగి గాంధీ, సమ్మంగి ముత్యాలు సమ్మంగి చంటి, సిరుముళ్ళ అప్పారావు, పిడిమి తాతబాబు, అరుణ్, పైడిరాజు, మఠం రాజు, కోరింగి అప్పలరాజు, కోరంగి శీను, లాలం చిన్న అప్పలనాయుడు, తదితర కమిటీ సభ్యులు, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.



## బీసీ కళాశాలలో సిఇసి గ్రూపు యధాతధం

- రాజ్యసభ సభ్యులు ఎంపీ ఆర్ కృష్ణయ్య విజ్ఞప్తి మేరకు దేవరకొండ ఎంజెపి బీసీ కళాశాలలో సిఇసి గ్రూపు యధాతధం



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ బీసీ గురుకుల బాలుర, బాలికల ఉన్నటువంటి సి యి సి గ్రూప్ ను నార్కెట్ పల్లి కి మార్చడం వలన దేవరకొండ పరిసర ప్రాంతంలో ఉన్నటువంటి విద్యార్థులు, పేరెంట్స్ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. హైదరాబాద్ లో ఉన్నటువంటి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య కి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీ గురుకులాల్లో ఉన్నటువంటి సిఎస్ గ్రూపులు యధావిధిగా ఉంచాలని వినతి పత్రం అందజేశారు. వెంటనే స్పందించి గురుకుల సెక్రటరీ సైదులు తో మరియు నల్గొండ ఆర్ సి ఓ తోటి మాట్లాడారు ఆ ప్రాంతం వెనుకబడిన ప్రాంతం బీసీ, ఎస్సీ ,ఎస్టీలు చదువుకుంటూ ఉన్నారు అక్కడ సీఈసీ గ్రూపును తొలగించడం వల్ల పేద విద్యార్థులకు అన్యాయం కలిగే అవకాశం ఉంది కావున వెంటనే ఆ గ్రూపును యధాతథంగా ఆ పాఠశాలను ఉంచాలని విజ్ఞప్తి చేయగా వారు స్పందించి యధాతథంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ పట్టుదల కృషి వల్లనే సాధ్యమైందని విద్యార్థులు తల్లిదండ్రులు శ్రీనివాస్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పసునూరి చంద్రశేఖర చారి, పాలకూర లింగయ్య గౌడ్ , హనుమంతు యాదయ్య , యాదయ్య, పల్లె యాదగిరి, లింగంపల్లి శ్రీనివాస్, ఇస్లావత్ సోమని, పాతులావత్ లచ్చిరాం, ఇస్లావత్ మంగు నాయక్,పృథ్వి మరియు తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మైక్రోసాఫ్ట్‌లో మరో రౌండ్ లేఆఫ్స్.. వేలాది మందిపై ప్రభావం..!

**జయభేరి, హైదరాబాద్ జూన్ 19:**

;ప్రముఖ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ ఇప్పటికే వేలాది మంది ఉద్యోగులను తొలగించిన విషయం తెలిసిందే. తాజాగా మరో రౌండ్ లేఆఫ్స్‌కు సిద్ధమైనట్లు తెలుస్తోంది. మైక్రోసాఫ్ట్‌లో మరో రౌండ్ లేఆఫ్స్.. వేలాది మందిపై ప్రభావం..! పడీ అవకాశం లేకపోలేదు.ఆర్థిక అస్థిరత, పెరుగుతున్న కృత్రిమ మేధ (ఏఐ) వినియోగం వల్ల టెక్ ఇండస్ట్రీలో ఉద్యోగాల కోతలు కొనసాగుతున్నాయి. మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ లాంటి దిగ్గజ కంపెనీలు వందల మంది ఉద్యోగులను ఇంటికి పంపాయి. ఈ సంవత్సరంలో ఇప్పటివరకు 130 కంపెనీలు కలిసి 61 వేల మంది ఉద్యోగులను తొలగించాయి.ఇక ప్రముఖ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ ఇప్పటికే వేలాది మంది ఉద్యోగులను తొలగించిన విషయం తెలిసిందే. తాజాగా మరో రౌండ్ లేఆఫ్స్‌కు సిద్ధమైనట్లు తెలుస్తోంది. 2025 ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరుకుంటున్న తరుణంలో మైక్రోసాఫ్ట్ మరోసారి ఉద్యోగుల కోతకు సిద్ధమైనట్లు బ్లూమ్‌బర్గ్ నివేదించింది. కంపెనీ పునర్నిర్మాణంలో భాగంగా వేలాది మందిపై వేటు వేయనున్నట్లు తెలిపింది. తాజా రౌండ్ సేల్స్ విభాగంలో ఉండనున్నట్లు సంస్థ అధికారులను ఉటంకిస్తూ బ్లూమ్‌బర్గ్ వెల్లడించింది. అయితే, ఈ లేఆఫ్స్‌పై మైక్రోసాఫ్ట్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు.కాగా, మైక్రోసాఫ్ట్ ఈ ఏడాది మే నెల మధ్యలో వేలాది మంది ఉద్యోగులను తొలగించిన విషయం తెలిసిందే. తమ సిబ్బందిలో మూడు శాతం మందికి లేఆఫ్‌లు ఇచ్చింది. అంటే దాదాపు 6వేల మందిని తొలగించింది. 2023లో 10 వేలమందికి ఉద్వాసన పలికిన అనంతరం ఇదే రెండో అతిపెద్ద తొలగింపు. మేనేజ్‌మెంట్ స్థాయిలను తగ్గించడం, సంస్థ కార్యకలాపాలను క్రమబద్ధీకరించడమే ముఖ్య లక్ష్యమని సంస్థ ప్రతినిధి ఒకరు చెప్పారు. ఇక ఈ ఏడాది జనవరిలో కూడా పనితీరు ఆధారంగా కొంతమందిని సంస్థ తొలగించిన విషయం తెలిసిందే. ఈనెల ఆరంభంలో కూడా పలువురిపై సంస్థ వేటు వేసింది. డైనమిక్ మార్కెట్‌లో పోటీదారుగా నిలవడానికి, కంపెనీ పునర్ నిర్మాణ లక్ష్యాన్ని చేరుకోవడానికి కోతలు తప్పడం లేదని మైక్రోసాఫ్ట్ పేర్కొంది. 'మార్కెట్‌లో పైచేయి సాధించేలా సంస్థను ఉత్తమంగా ఉంచేందుకు అవసరమైన సంస్థాగత మార్పులను అమలు చేస్తూన్నాం' అని మైక్రోసాఫ్ట్ తెలిపింది.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

- ఇందిరమ్మ ఇండ్లు నిరంతరం ప్రక్రియ
- రాష్టంలో అభివృద్ధి, సంక్షేమం జోడెద్దులాపరిగెడుతున్నాయి.
- భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలకి శాశ్వత పరిష్కారం
- మోతే మండలం విభళ పురంలో ఇందిరమ్మ ఇండ్లు పరిశీలించిన రాష్ట రెవిన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**జయభేరి, కోదాడ:**

రాష్ట్రములో అభివృద్ధి, సంక్షేమం జోడెద్దులా పరిగెడుతున్నాయని రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం మోతె మండలం విభళాపురం గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, కోదాడ శాసనసభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి లతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల దీవెనలతో ప్రజా ప్రభుత్వం ఏర్పడినదని ఆర్థిక సమస్యలు ఎదురైనా ప్రజలకి సొంత ఇంటి కల నేరవేర్చాలని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా ఈ సంవత్సరంకి 4.5 లక్షల ఇండ్లు మంజూరు చెసామని, రాబోయే రోజుల్లో మొత్తం 20 లక్షల ఇండ్లు నిర్మించి వచ్చే ఎన్నికల నాటికి ఇండ్లు లేని వారు లేకుండా చేసేందుకు ప్రజా ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు.

కోదాడ నియోజకవర్గం మోతే మండలం విభళాపురం గ్రామంలో 146 ఇండ్లు మంజూరు చేయగా 74 ఇండ్ల పనులు మొదలు పెట్టి వివిధ దశలలో కొనసాగుతున్నాయని, మిగిలిన వారు కుడా త్వరగా పనులు మొదలు పెట్టాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇల్లు పేదవాడికి ఉపయోగ పడేలా ఒక వంట గది, ఒక టాయిలెట్ లతో కలిపి 400600 చదరపు అడుగుల్లో నిర్మించాలని సూచించారు.బేస్ మెంట్ పూర్తి అవ్వగానే 1 లక్ష, స్లాబ్ లెవల్ వరకు గోడలు పూర్తి అవ్వగానే 1 లక్ష, స్లాబ్ పూర్తి అవ్వగానే 2 లక్షలు, మొత్తం ఇల్లు పూర్తి అయి గృహ ప్రవేశం చేసే నాటికి 1 లక్ష రూపాయలు మొత్తం 5 లక్షలు నాలుగు విడతలుగా ప్రతి సోమవారం లబ్ధిదారుల అకౌంట్ లో డబ్బులు పడతాయని తెలిపారు. ఇది ఆరంభం మాత్రమే అని ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొనసాగుతుందని ఎవరికీ ఇల్లు రాలేదని అభద్రతకి గురి కాకుండా ఉండాలని సూచించారు. జంపాల పద్మ, జానమ్మ స్లాబ్ లెవల్ గోడలు పూర్తి అయిన ఇండ్లను మంత్రి పరిశీలించి ,రెండు విడతలలో రెండు లక్షలు వచ్చినాయా అని అడగగా ఒక లక్ష వచ్చాయి మరో లక్ష కొరకు ఆన్లైన్ చేశామని సోమవారం లోపు మంజూరు అవుతాయాని అధికారులు మంత్రికి వివరించారు. బెస్ మెంట్ పూర్తి అయినా మాద బిక్షమామ్మ ఇంటిని పరిశీలించి లక్ష రూపాయలు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే స్లాబ్ పూర్తి అయినా పనస శ్రీలత ఇంటిని పరిశీలించి 4 లక్షలు వచ్చాయా అని అడగగా వచ్చాయి సార్ అని సంతోషంగా తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకి ఇసుక నాణ్యతతో సరఫరా చేయాలని ఇసుకను దుర్వినియోగం చేయకూడదని సూచించారు.

**భూభారతి తో సమస్యల భూ పరిష్కారం**

గత పాలకులు అహంకారంతో ధరణి పేరుతొ సామాన్య రైతాంగాన్ని ఇబ్బంది పెట్టడంతో ప్రజలు వారిని, ధరణి ని బంగాళఖాతంలో కలిపారని మంత్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ధరణి అనే దరిద్రాన్ని తొలిగించుకొని భూ భారతి చట్టం 2025 రైతులకి చుట్టంగా, భూ సమస్యలకి శాశ్వత పరిష్కారం లభించేలా నిపుణులు,అధికారులు, ప్రజల సూచనలతో రూపొందించటం జరిగిందని తెలిపారు. భూ భారతి చట్టం అమలులో భాగంగా రెవిన్యూ సదస్సుల ద్వారా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా అధికారులే ప్రజల వద్దకి వచ్చి సమస్యలు పరిష్కరించేందుకు జూన్ 20 వరకు వస్తున్నారని తెలిపారు.

భూ భారతి చట్టం ద్వారా ప్రతి సమస్య కి పరిష్కారం చూపటం జరుగుతుందని వచ్చే ఆగస్టు 15 నాటికి భూ సమస్య లు పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసీల్దార్లు కూడ రైతు కుటుంబాల నుండి వచ్చినవారు ఉన్నారని, అధికారులు క్షేత్ర స్థాయి లో పరిశీలించి రైతులు ఇబంది పడకుండా పారదర్శకంగా చట్టం అమలుచేయాలని సూచించారు.

కోదాడ శాసనసభ్యురాలు యన్ ఉత్తమ్ పద్మావతి రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే మొదటిసారీగా విభళాపురం గ్రామంలో పైలెట్ ప్రాజెక్ట్ గా తీసుకొని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు వచ్చాలా 146 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి నేడు సుమారుగా ఇండ్ల నిర్మాణ పనులు మొదలు పెట్టిన 74 మంది ఇంటి లబ్ధిదారుల కుటుంబాలకు బట్టలు పెట్టినందుకు ప్రజలందరి తరుపున మంత్రి శ్రీనివాసరెడ్డి కి ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో వేణు మాధవ రావు, హౌసింగ్ పిడి ధర్మారెడ్డి, తహసీల్దార్ వెంకన్న, ఎంపిడిఓ ఆంజనేయులు, హౌసింగ్ ఏ ఈ నాగ రత్నమ్మ ,కార్యదర్శి సురేష్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్‌లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

- పండ్లు పంపిణీ మరియు అన్నదాన కార్యక్రమం
- టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు




**జయభేరి, గజ్వేల్, జూన్ 19 :**

గజ్వేల్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి గజ్వేల్ పట్టణంలోని కేసరి హనుమన్ దేవాలయంలో పూజలు నిర్వహించి కేకు కట్ చేసి. అన్న ప్రసాద వితరణ చేసి జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు మాట్లాడుతూ అన్ని అసమానతలతో పోరాడటం రాహుల్ గాంధీ వ్యక్తిత్వం అన్నారు. బడుగు బలహీన అణగారిన వర్గాల పక్షాల నిలబడాలన్నది రాహుల్ గాంధీ దృక్పథం త్యాగం వారసత్వం పోరాటమే ఆయన తత్వం అన్నారు.

రేపటి భవిష్యత్తు కోసం భారతదేశ ఆకాంక్షలను నెరవేర్చే ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. ఇండియన్ యూత్ కాంగ్రెస్, నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శిగా ఈ రెండు సంస్థల విధివిధానాలు మరియు వ్యూహాలను రూపొందించడంలో రాహుల్ గాంధీ ముఖ్య పాత్ర పోషించారని. 2004 మరియు 2009 రెండు పర్యాయాలు ప్రధాని పదవిని త్యాగం చేసిన ఘనత రాహుల్ గాంధీకి దక్కిందన్నారు. దేశంలో ఏ నాయకుడు చేయని విధంగా దేశవ్యాప్తంగా ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు భారత్ జూడో యాత్ర పేరుతో పాదయాత్ర చేసిన ఏకైక వ్యక్తి అన్నారు భారత దేశ ప్రజలను ఏకం చేయడం వారి సమస్యలను వినడం లక్ష్యంగా పెట్టుకొని యాత్రను విజయవంతం చేసి కోట్ల మంది గుండెల్లో ధైర్యం అనే జెండాను నాటి దానికి అండగా నిలుస్తున్న ఏకైక వ్యక్తి యువ కిశోరుడు భవి భారత ప్రధాని రాహుల్ గాంధీ అన్నారు. దేశంలో చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగం రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ ద్వారానే దేశంలో విద్య ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయకులు కార్యకర్తలు శ్రమించి కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ తేవాలని అన్నారు గజ్వేల్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరు మల్లారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్ రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జయాల వేణుగోపాల్, తూముకుంట విష్ణువర్ధన్ రెడ్డి, భూమ్ రెడ్డి హనుమంతరెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్లు సయ్యద్ బాబా, మామిడి కృష్ణ, రాజలింగం గౌడ్, శాంతం స్వామి బుచ్చి రెడ్డి, నాయకులు నాయకం శ్రీనివాస్ మంగలి యాదగిరి, మంగలి స్వామి, కుమ్మరి నందన్, నవీన్ గౌడ్, ఆర్ అండ్ ఆర్ కాలనీ ఏటిగడ్డ కృష్ణాపూర్ నాయకులు నాయిని శ్రీనివాస్ అరికెల స్వామి, నిమ్మరాజు రవి, నాయిని నరసింహులు, సందనమైన అశోక్, నాయిని వెంకటేష్, బానోతు నరేందర్ నాయక్, బానోతు రాజు నాయక్, నాయిని లింగం, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనంతగిరిలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**జయభేరి, కోదాడ :**



అనంతగిరి మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మసుకు శ్రీనివాస్ రెడ్డి కేక్ కట్ చేసి కాంగ్రెస్ శ్రేణులకు పంచారు. అనంతరం మాట్లాడుతూ.. భారత్ జోడో యాత్ర, న్యాయ యాత్రల ద్వారా యావత్ దేశాన్ని ఏకతాటి పైకి తీసుకొచ్చి రాజ్యాంగాన్ని కాపాడటం కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడుతున్న వీరుడు రాహుల్ గాంధీ అన్నారు.

దేశ సంపదను పేద ప్రజలకు పంచాలని అహర్నిశలు కృషిచేస్తున్న ఇందిరమ్మ వారసుడు రాహుల్ గాంధీ అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి , దేగ కొండయ్య, అనంతగిరి మాజీ ఎంపిటిసి ఈదుల కృష్ణయ్య, పాలారం గ్రామ శాఖ మట్టపల్లి రామకోటయ్య గౌడ్, బోడెపూడి సత్యనారాయణ, మట్టపల్లి నరేష్, ఎస్.కె రంజాన్, తుట్టంగి శ్రీను, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈఏడాది పాత విధానంలోనే ఇంజనీరింగ్ ఫీజులు

**జయభేరి, హైదరాబాద్, జూన్ 19ఛ**

తెలంగాణలో ఇంజినీరింగ్ విద్యార్థులకు శుభవార్త. ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో ఫీజుల పెంపునకు ఈ ఏడాది సర్కారు నిరాకరించింది. ఇష్టారీతిన ఫీజుల పెంపు ప్రతిపాదనలపై ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. కొత్త ఫీజుల అధ్యయనానికి కమిటీ వేయాలని డిసైడ్ అయ్యారు. ఇప్పటికే ఫీజుల అంశంపై భేటీ అయిన టీఏఎఫ్ఆర్సీ - తెలంగాణ అడ్మిషన్స్, ఫీజు రెగ్యులేటరీ కమిటీ ఈ యేడాది పాత ఫీజులతోనే ఇంజినీరింగ్ కౌన్సిలింగ్ నిర్వహించాలని నిర్ణయించారు.ఈ ఏడాది ఇంజినీరింగ్ ప్రవేశాల కోసం జులై మొదటి వారంలో ఎప్ సెట్ కౌన్సిలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో ఫీజుల పెంపు అంశంపై కాలేజీల ప్రతిపాదనలంపై ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఫీజుల సవరణపై, ప్రతిపాదనల అధ్యయనానికి ఒక సబ్ కమిటీ వేయాలని నిర్ణయించారు. అప్పటివరకు పాత ఫీజులనే అమలు చేయాలని ఆదేశించారు. 2025, 26 విద్యాసంవత్సరం నుంచి మూడేళ్లకు కొత్త ఫీజులను ఖరారు చేయాల్సి ఉంది. కానీ సీఎం ఆదేశాలతో కాలేజీల తీరు, 2016 నాటికి టాస్క్‌ఫోర్స్ నివేదికలు, ఫీజుల పెంపు ప్రతిపాదనలపై అధ్యయన కమిటీ వేయనున్నట్లు ఉన్నత విద్యామండలి తెలిపింది. ఇంజినీరింగ్ విద్యలో ప్రతి మూడేళ్లకోసారి ఫీజుల పెంపు ప్రక్రియ సాగుతోంది. కాలేజీల్లో మౌళిక వసతులు,విద్యా ప్రమాణాలు పెంచుకున్నా..కొన్ని కాలేజీలు అత్యధిక ఫీజు పెంపు ప్రతిపాదనలు పంపినట్లు తెలుస్తోంది.

## రెండు తలలు, మూడు కళ్లుతో అరుదైన దూడ

**జయభేరి, లక్నో జూన్ 19:**

ఒక ఆవు అరుదైన దూడకు జన్మనిచ్చింది. పుట్టిన దూడకు రెండు తలలు, మూడు కళ్లు ఉన్నాయి. దీంతో దీనిని చూసేందుకు స్థానికులు ఎగబడ్డారు. ఆ దూడకు కొందరు పూజలు కూడా చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని భాగ్‌పత్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. జూన్ 18న టిక్రీ గ్రామానికి చెందిన జాహిద్ పెంచుతున్న ఆవు అరుదైన దూడకు జన్మనిచ్చింది. పుట్టిన దూడకు రెండు తలలు, మూడు కళ్లు ఉన్నాయి. ఇది చూసి జాహిద్ ఆశ్చర్యపోయాడు.కాగా, ఈ విషయం తెలిసిన స్థానికులు ఆ ఇంటికి పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. రెండు తలలు, మూడు కళ్లతో పుట్టిన అరుదైన దూడను చూసేందుకు ఎగబడ్డారు. పైకి లేవలేకపోతున్న ఆ దూడకు కొందరు వ్యక్తులు పూజలు చేశారు. మరికొందరు డబ్బులు కూడా ఇచ్చారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.మరోవైపు రెండు తలలున్న ఆవు లేక దూడను పాలీసెఫాలీ అని పిలుస్తారని పశువైద్యులు తెలిపారు. పిండం అసంపూర్ణంగా విడిపోవడం లేదా రెండు పిండాల కలయిక కారణంగా ఇలా జరుగుతుందని చెప్పారు. చాలా అరుదుగా రెండు తలలతో పుట్టే దూడలు స్వల్ప కాలం మాత్రమే జీవించే అవకాశమున్నదని వెల్లడించారు.

## చిత్స్వరూప!

ఆ.వె. పరమ పురుషు డనిన పరమేశ్వరుండన్న
ఉన్న దొకటె బ్రహ్మ మొప్పుగాను
బ్రహ్మ మందె కలదు బ్రహ్మాండ మంతయు
చేరి కొలుతు నిన్ను చత్స్వరూప!

తే.గీ. నిత్యమైనది ఒక్కటే సత్య మదియె
సకల దేహము లందున నికరముగను
యుండి పరమాత్మ సాక్షిగా యుండు
నెపుడు
చేరి కొలుతును నిన్ను నే చిత్స్వరూప!

తే.గీ. అంత యొసగెడిదా పరమాత్మ యగును
సృష్టి రచనయె చిత్రము స్రష్ట జేసె
కష్ట సుఖముల నొసగును కర్మ ఫలము
చేరి కొలుతును నిన్ను నే చిత్స్వరూప!

ఆ.వె. ఆత్మ నిండి యున్నదన్నిదిక్కుల యందు
అదియె పరమ పురుషు డగును సుమ్మి
జీవులందు యుండు జీవాత్మ వేరగు
చేరి కొలుతు నిన్ను చిత్స్వరూప!

తే.గీ. బ్రహ్మ జిజ్ఞాస కలుగుట పావనమ్ము
శమదమాది షట్కమ్ముల సాధనలతొ
అట్టి జిజ్ఞాస కలుగును ఆత్మ యందు
చేరి కొలుతును నిన్ను నే చిత్స్వరూప!



జక్కని వేంకటరాజం
సిరిసిల్ల. 94400 21734

# కాంగ్రెస్ పార్టీలో.. శకునిలా మారిన మైనంపల్లి

- మల్కాజిగిరిలో చెల్లని రూపాయి గజ్వేల్ లో చెల్లుతుందా..?
- ఎంపీ ఎన్నికల్లో. గజ్వేల్ లో కాంగ్రెస్ కు పెరిగిన ఓట్లు
- మెదక్ లో తగ్గడానికి కారణమేమిటి..?
- సిద్దిపేట జిల్లాలో గ్రూపులను ప్రోత్సహిస్తున్న మైనంపల్లి
- మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి వ్యతిరేకంగా దుష్ప్రచారం సహించేది లేదు



**జయభేరి, గజ్వేల్, జూన్ 19 :**

కాంగ్రెస్ పార్టీలో మైనంపల్లి హన్మంతరావు శకునిలా మారి గ్రూపు రాజకీయాలు ప్రోత్సహిస్తూ పార్టీని భ్రష్టు పట్టిస్తున్నట్లు గజ్వేల్, కొండపాక, వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విజయ మోహన్, వైస్ చైర్మన్లు సర్దార్ ఖాన్, ప్రభాకర్ గుప్త, పరశురాం తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. గజ్వేల్ తో పాటు సిద్దిపేట జిల్లాలో గ్రూపు రాజకీయాలకు కేంద్ర బిందువుగా మారి నామినేటెడ్ పోస్టుల భర్తీకి అడ్డం పడుతున్నట్లు ఆరోపించారు. పార్టీ బలోపేతానికి కష్టపడిన కార్యకర్తలను కాకుండా కొందరిని ప్రోత్సహిస్తూ కోటరీ ఏర్పాటు చేసుకున్నట్లు విమర్శించారు. ముఖ్యంగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డికి వ్యతిరేకంగా దుష్ప్రచారం చేయడం తగదని నిలదీస్తూ, మల్కాజిగిరిలో చెల్లని రూపాయి ఇక్కడ ఎలా చెల్లుతుందని నిలదీశారు. అయితే ఎంపీ ఎన్నికల్లో గజ్వేల్ నియోజకవర్గంలో 32971 ఓట్లు పెరగగా, మెదక్ లో కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉన్నచోట 31538 ఓట్లు ఎందుకు తగ్గాయో...? ఆయన చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే తన నియోజకవర్గం మల్కాజ్గిరిలో కూడా మూడో స్థానానికి పడిపోయినట్లు గుర్తు చేశారు. భూస్వామి కుటుంబం నుండి వచ్చిన తూంకుంట నర్సారెడ్డి రాజకీయాల్లో ఆస్తులు, 100కు పైగా వ్యవసాయ పొలాలు కోల్పోగా, గజ్వేల్ లో కెసిఆర్ ను ఎదుర్కొంటూ ప్రతిక్షణం కార్యకర్తలకు అండగా ఉంటున్న ఆయనను టార్గెట్ చేస్తుండడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు.

ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు పెద్దన్నలా వ్యవహరించాల్సిన మైనంపల్లి హన్మంతరావు కొంతమందిని వెంటేసుకుని తిరుగుతూ తన పరువు తీసుకుంటున్నట్లు ఎద్దేవా చేశారు. బ్లాక్ మెయిల్ రాజకీయాలు కాకుండా స్వచ్ఛమైన రాజకీయం చేస్తే తాము ప్రోత్సహించే వారమని, కానీ ఆయనలో ఒక విధమైన అహంకారం, పెత్తందారి పోకడ కనిపిస్తుందని అన్నారు. కాగా నర్సారెడ్డితో పాటు ఇక్కడి కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు సొంత డబ్బు ఖర్చుపెట్టి పార్టీ పటిష్టతకు కృషి చేస్తుండగా, తమపై పగబట్టిన ఆయన పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. అయితే సిద్దిపేట జిల్లాలో కాంగ్రెస్ ప్రతిష్ట పెంచాల్సిన ఆయన అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ పార్టీని చేజేతులా భూస్థాపితం చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పార్టీ అభివృద్ధికి కలసివస్తే సహకరిస్తామని, అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ అడ్డంకిగా మారితే ఆయన వ్యవహరిస్తున్న తీరును అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొంటూ తాము నామినేటెడ్ పదవుల కోసం ఎవ్వరికి నయా పైసా ఇవ్వలేదని వారు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో వర్గల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సందీప్ రెడ్డి మార్కూరు మండల అధ్యక్షులు కనకయ్య జాగ్దేవపూర్ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి గజ్వేల్ పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ సీనియర్ నాయకులు సాజిద్ బేగ్ రవీందర్ గుప్తా కుకునూరు పల్లి రవి గుంటుకు శీను గాడిపల్లి శీను జంగం రమేష్ గౌడ్ అజ్గర్ జింక మల్లేశం ఉదెం శ్రీనివాస్ రెడ్డి కన్నా యాదవ్ అరుణ్ బాలు అంజాత్ తోపాటు భారీ సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఫార్ములా ఈ రేస్ కేసులో కేటీఆర్‌కు ఏసీబీ అల్టిమేటం.!!

- ఫోన్ ల్యాప్‌టాప్ ఇవ్వాల్సిందేనన్న అధికారులు

**జయభేరి, హైదరాబాద్:**

తెలంగాణలో తీవ్ర చర్చనీయాంశంగా మారిన ఫార్ములా ఈరేస్ కేసులో దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. ఈ కేసులో కీలక ఆధారాల సేకరణపై దృష్టి సారించిన అవినీతి నిరోధక శాఖ ఏసీబీ, అధికారులు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఆయన ఉపయోగించిన మొబైల్ ఫోన్, ల్యాప్‌టాప్‌ను గురువారం సాయంత్రంలోగా తమకు అందజేయాలని గడువు విధించారు. అయితే, ఈ ఎలక్ట్రానిక్ పరికరాలను ఏసీబీకి ఇవ్వడంపై కేటీఆర్ తన న్యాయవాదులతో సంప్రదింపులు జరిపినట్లు తెలుస్తోంది.

న్యాయ నిపుణుల సలహా మేరకు వాటిని ఏసీబీకి అప్పగించాల్సిన అవసరం లేదని ఆయన భావిస్తున్నట్లు సమాచారం. దీంతో ఆయన మొబైల్, ల్యాప్‌టాప్‌లను ఏసీబీకి సమర్పించే అవకాశం లేదని తెలుస్తోంది. మరోవైపు, ఈ కేసులో కేటీఆర్‌తో పాటు సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను కలిపి విచారించేందుకు ఏసీబీ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుతం విదేశాల్లో ఉన్న అరవింద్ కుమార్ ఈ నెల 21న హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. ఆయన వచ్చిన తర్వాత వారం రోజుల్లోగా ఇద్దరినీ ఉమ్మడిగా విచారించేందుకు ఏసీబీ ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే అరవింద్ కుమార్ సెలవులను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది. ఫార్ములా ఈ రేసు నిర్వహణ సంస్థ ఎఫ్ఈవోకు నిధుల బదిలీ వ్యవహారంలో అప్పటి మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకే తాను నడుచుకున్నానని అరవింద్ కుమార్ ఇదివరకే ఏసీబీకి స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు సమాచారం. ముఖ్యంగా, హెచ్ఎండీఏ ఖాతాల నుంచి ఎఫ్ఈవో సంస్థకు నిధులు విడుదల చేయడానికి సంబంధించి కేటీఆర్ తన వాట్సాప్ ద్వారా అరవింద్ కుమార్‌కు ఆదేశాలు జారీ చేశారనే కోణంలో ఏసీబీ అధికారులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ వాట్సాప్ సంభాషణల గురించి అరవింద్ కుమార్ ఏసీబీ విచారణలో వివరించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే ఆ సమయంలో ఉపయోగించిన సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌ను అప్పగించాలని కేటీఆర్‌ను ఏసీబీ కోరినట్లు తెలుస్తోంది. కాగా, ఈ కేసులో ఏ2 నిందితుడిగా ఉన్న అరవింద్ కుమార్ వ్యక్తిగత సెలవుపై విదేశాలకు వెళ్లడంపై ఏసీబీ అధికారులు ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేసిన నేపథ్యంలో, ఆయన సెలవును రద్దు చేసి తక్షణమే విధుల్లో చేరాలని సీఎస్ కార్యాలయం నుంచి ఆదేశాలు వెళ్లినట్లు సమాచారం.

## యాదాద్రిలో మంత్రి పొంగులేటి పర్యటన

**జయభేరి, యాదాద్రి:**

యాదాద్రి భువనగిరి జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. భునగిరి మండలం బండ సోమారం గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల పైలెట్ ప్రాజెక్టును పరిశీలించారు నిర్మాణం పూర్తి కావడం సంతోషంగా ఉందని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఇద్దరు అమ్మాయిలు మాత్రమే ఎన్ని సంవత్సరాలు గడిచిన తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే గ్రామంలో నూతనంగా ఇళ్ళ నిర్మానం జరుగుతుందని మంత్రి సంతోషం వ్యక్తం చేశారు..

## ఘనంగా శ్రీ పద్మావతి అమ్మ వారికి సారె సమర్పణ

**జయభేరి, కరీంనగర్ :**

కరీంనగర్ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం శ్రీరాములు ఆధ్వర్యంలో శ్రీ మహాలక్ష్మీ గోదాదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పంచమ బ్రహ్మోత్సవాల సందర్భంగా పద్మశాలి ఆడబిడ్డ పద్మావతి అమ్మవారికి పుట్టింటి కానుకగా పట్టు వస్త్రాలు, తలంబ్రాలు, సారె పద్మశాలి సమాజం పక్షాన సమర్పించడం జరిగినది. పద్మశాలి కులబంధువులందరరు కుటుంబ సమేతంగా సాంప్రదాయ దుస్తులతో శోభయాత్రగా వచ్చి అమ్మవారికి సారె సమర్పించడం జరిగినది. తిరుచానూర్ తిరుపతి లో అధికారికంగా పద్మావతి అమ్మ వారికి సారె సమర్పించడం జరుగుతుంది. అక్కడి సంప్రదాయన్ని మేము ఆనవాయితీగా సారె సమర్పించడం జరిగినది. వెంకటేశ్వర స్వామి వారి కళ్యానికి ముందు రోజు సమర్పించడం మా అదృష్టం. దేవాలయ కమిటీ సభ్యులు అందరు మేము తెచ్చే పట్టువస్త్రాలు, తలంబ్రాలు, పుస్తె మట్టెలు, సారె తెచ్చే మా అందరికి ఘనముగా స్వాగతం పలికినారు. ముఖ్య అతిథులు కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి కుందారపు మహేశ్వర్, జిల్లా స్త్రీ మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సరస్వతి గార్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జిల్లా పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు వా సాల రమేష్, కరీంనగర్ జిల్లా పద్మశాలి అధ్యక్షులు మెతుకు సత్యం, POPA జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలిగేటి మల్లికార్జున్, జిల్లా ట్రస్టు ఉపాధ్యక్షులు మోర రాజేశం, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు గుడిమల్ల శ్రీకాంత్, మాజీ కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ, పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి వంగర ఆంజనేయులు, కోశాధికారి గజవెల్లి కనకయ్య, ఉపాధ్యక్షులు తేల్ల చంద్రశేఖర్, ఎలిగేటి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి వెంగల్ దాస్ తిరుపతి, కస్తూరి వాసుదేవ్, ఉషకోయిల సుజాత, నల్ల శ్రీధర్, మాసం సుధాకర్, బొల్లబత్తిని రవీందర్, ఎనగంటి సందీప్ తదితరులు చాలామంది పాల్గొన్నారు.



## కేసీఆర్ పొలిటికల్ ప్రాజెక్టు రెడీ



**జయభేరి, హైదరాబాద్:**

భారత రాష్ట్ర సమితి చీఫ్ కేసీఆర్ ప్రజల్లోకి వచ్చేందుకు సరైన కారణం కోసం చూస్తున్నారు. అన్ని రకాలుగా పరిశీలించిన తర్వాత ప్రభుత్వం ప్రాజెక్టుల్ని నిర్లక్ష్యం చేస్తోందన్న కారణంతో ప్రజల్లోకి రావాలని నిర్ణయించు కున్నట్లుగా కనిపిస్తోంది. త్వరలో పార్టీ ముఖ్య నేతలతో సమావేశం ఏర్పాటు చేసి కార్యాచరణ ఖరారు చేయనున్నారు. తెలంగాణ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల్ని నిర్లక్ష్యం చేస్తోందని కేసీఆర్ భావిస్తున్నారు.

**కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులే ప్రధానం**

కేసీఆర్ తన పదేళ్ల పాలనా కాలంలో కాళేశ్వరంకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారు. దాదాపుగా పూర్తి చేశారు. కానీ అసలు ప్రధానమైన మేడిగడ్డ బ్యారేజీ దెబ్బతినడంతో ప్రాజెక్టుకు అర్థం లేకుండా పోయింది. దాంతో సమస్యలు చుట్టు ముట్టాయి. అది చాలా చిన్న సమస్య అని రిపేర్ చేస్తే అంతా సర్దు కుంటుందని బీఆర్ఎస్ వాదిస్తోంది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. నిర్మాణాలు చేసేలా ఒత్తిడి చేయడంతో పాటు ప్రజల్లో ప్రాజెక్టుల్ని నిర్లక్ష్యం చేస్తోందన్న భావన వచ్చేలా చేయడానికి కేసీఆర్ ప్లాన్ రెడీ చేస్తున్నారు.

**కాళేశ్వరం పై ప్రజల్లో ప్రధానంగా చర్చ,**

కాళేశ్వరం ప్రాజెక్టు ఉపయోగాలు. అందులో జరిగిన అవినీతి వ్యవహారాలపై ఇప్పుడు ప్రధానంగా చర్చ జరుగుతోంది. ఇలాంటి సమయంలో ఆ ప్రాజెక్టుకు తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ప్రజల్లోకి వెళ్తే ఎలాంటి స్పందన వస్తుందన్నది బీఆర్ఎస్ వర్గాలు అంచనా వేయలేకపోతున్నాయి. ప్రస్తుత రాజకీయాలు పూర్తిగా మారిపోయాయి. కేటీఆర్ వ్యక్తిగత దూషణల రాజకీయాలకు ప్రాధాన్యం ఇవ్వడంతో ఇప్పటి వరకూ ప్రాజెక్టులు, అభివృద్ధి వంటి అంశాలపై చర్చ ప్రారంభం కాలేదు. ఇప్పుడు కేసీఆర్ ఆ టాపిక్ ను డైవర్ట్ చేసి.. ప్రాజెక్టుల అంశంపైకి మార్చాలనుకుంటున్నారు.

**బీఆర్ఎస్ పరిస్థితిని మెరుగుపరచడమే లక్ష్యం:**

రోజు రోజుకు బీఆర్ఎస్ పరిస్థితి దిగజారిపోతోందని కేసీఆర్ కు క్లారిటీ వచ్చిందని ఆ పార్టీ వర్గాలు అంటున్నాయి. కేటీఆర్ శల్య సారధ్యం.. కవిత సొంత కుంపటి తరహా రాజకీయాలతో ఆ పార్టీలో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. అన్నింటికి మించి ప్రభుత్వంపై సోషల్ మీడియాలో బూతులు తిట్టడం, తిట్టించడం మినహా ప్రతిపక్ష పాత్ర పోషించిన దాఖలాలు లేకపోవడంతో ప్రజల్లోనూ స్పందన కనిపించడంలేదు. ఇప్పుడు కేసీఆర్ ఈ పరిస్థితిని మార్చాలని అను కుంటున్నారు. అందుకే ప్రాజెక్టుల అంశంతో తెరపైకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు.

## సీఎం రేవంత్ ఎందుకు స్పందించడం లేదు?

**జయభేరి, హైదరాబాద్:**

నదీజలాల వాటా విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ కు తీరని అన్యాయం చేస్తున్నారని ఎమ్మెల్సీ జాగృతి అధ్యక్షురాలు కవిత మండిపడ్డారు. గోదావరికావేరి నదుల అనుసంధానం పేరిట 60% కేంద్రం నిధులతో ఏపీ సీఎం చంద్రబాబు ప్రాజెక్టు నిర్మించే ప్రయత్నం చేస్తుంటే.. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం దీనిపై ఎందుకు స్పందించడం లేదు? అని ఫైర్ అయ్యారు. చంద్రబాబు, రేవంత్‌రెడ్డి కి మధ్య ఉన్న లాలూచీ ఏమిటి అని నిలదీశారు

## బెంగళూరు విమానాశ్రయానికి బాంబు బెదిరింపు

**జయభేరి, బెంగళూరు :**

బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. 'ప్లాన్ ఎ, ప్లాన్ బి' ఉందంటూ గుర్తుతెలియని వ్యక్తి ఉగ్రవాది పేరుతో బెదిరింపు మెయిల్ పంపారు. పోలీసులు తనిఖీలు చేసి పేలుడు పదార్థాలు లేవని నిర్ధారించారు. మెయిల్ ఐడీ ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఉన్నోడికి ఒక రూల్.!? లేనోడికి మరొక రూలా.!?

- ఉప్పల్ మున్సిపల్ కమిషనర్ ఉన్నాడా? లేడా..!?
- కమిషనర్ ఒకవైపు.. అధికారులు ఇంకోవైపు...
- ఉప్పల్ ఎమ్మెల్యే మాట అంటే లెక్క లేదా..!?
- దివ్యాంగులు ఏర్పాటు చేసుకున్న జీవన భృతిని చెడగొట్టే అధికారం ఎవరిచ్చారు !?



**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ జిహెచ్ఎంసి కమిషనర్ పర్మిషన్ లెటర్ ఇచ్చిన అధికారులు మాత్రం ఆ మాటను బేఖతర్ చేస్తారు... ఆ దేమిటని ప్రశ్నిస్తే.. మాకు కూలగొట్టే అధికారం ఉంది అంటూ రౌడీలా ప్రవర్తిస్తారు... అసలు మున్సిపల్ అధికారుల వీధి రౌడీలా!? అనే అనుమానం కలుగుతుందని ఉప్పల్ స్థానికులు బాహాటంగానే దుమ్మెత్తి పోస్తున్నారు...

ఇక అసలు వివరాల్లోకెళితే... కేటీఆర్ నగర్ రామంతపూర్ డివిజన్లో సతీష్ రెడ్డి, విజయలక్ష్మి అనే దంపతులు స్వతహాగా దివ్యాంగులు... వారి జీవన పరిస్థితిని పరీక్షించి ఉప్పల్ ఎమ్మెల్యే దయతలిచి వారికి పర్మిషన్ ఇచ్చి ఉప్పల్ మున్సిపల్ కమిషనర్ కి చెప్పి న్యాయం చేశారు. దానికి ఉప్పల్ మునిసిపల్ కమిషనర్ దాతృత్వ హృదయంతో పర్మిషన్ కాపీ అందించారు. ఈ రెండు పర్మిషన్లు పెట్టుకొని సతీష్‌రెడ్డి విజయలక్ష్మి తమ కుటుంబాన్ని పోషించుకుంటున్న సందర్భంలో ఏం జరిగిందో? ఎవరు ఆర్డర్ ఇచ్చారో ..?ఎవరు ఆర్డర్ తీసేసారో...? తెలియదు. కానీ వీధి రౌడీల్ల ప్రవర్తిస్తున్న జిహెచ్ఎంసి కిందిస్థాయి అధికారులు ఆ కుటుంబ జీవన భృతిని చెడగొట్టడానికి పన్నాగం పన్నారు. ఇంకేముంది వెంటనే వచ్చి అక్కడ ఏర్పాటు చేసుకున్న షెడ్డును తొలగించేందుకు వార్నింగులు ఇస్తూ, మరి బెదిరింపులకు దిగారు. ఇదేది అర్థం కాని దివ్యాంగులు సతీష్ రెడ్డి అతని భార్య విజయలక్ష్మి ఎవరికి చెప్పుకోవాలో తెలియక తమ గోడును పట్టించుకోమని మున్సిపల్ కమిషనర్ను ఎమ్మెల్యేను ప్రాధేయపడుతున్నారు. ఉప్పల్ ఎమ్మెల్యే చెప్పిన వినని మునిసిపల్ కిందిస్థాయి అధికారులు కనీసం మున్సిపల్ కమిషనర్ ఇచ్చిన మాటను కూడా లెక్కచేయకుండా ఇలా రౌడిలా వీధి గుండాల ప్రవర్తిస్తుంటే ప్రజాస్వామ్యంలో బతకాలంటేనే భయం భయంగా ఉందంటూ వాపోతున్నారు దివ్యాంగులు సతీష్ రెడ్డి విజయలక్ష్మి... ఇప్పటికైనా ఎమ్మెల్యే ఉప్పల్ మున్సిపల్ కమిషనర్ చొరవ తీసుకొని వారికి చట్టపరంగా జరగాల్సిన న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో జిహెచ్ఎంసి అధికారుల వైఖరిని నిరసిస్తూ ఆమరణ నిరాహార దీక్ష కూడా నేను నా భార్య దిగుతామని సతీష్ రెడ్డి విజయలక్ష్మి మీడియా ముఖంగా తెలియజేస్తున్నారు... ఇంతకీ ఉప్పల్ కమిషనర్ ఉన్నాడా లేడా!? ఉప్పల్ ఎమ్మెల్యే చెప్పిన వినని మునిసిపల్ అధికారులు ఎమ్మెల్యే కి ఏం గౌరవం ఇస్తున్నట్టు? ఒకవైపు ఎమ్మెల్యే ఇంకోవైపు మున్సిపల్ కమిషనర్ ఇద్దరు సహకరించిన మున్సిపల్ కిందిస్థాయి అధికారులకు అంత అధికారం ఎవరిచ్చారు అనేది ప్రశ్నార్థకంగా మారుతుంది!

## జగన్ శవరాజకీయాలు చేస్తున్నారు

**జయభేరి, అమరావతి, జూన్ 19:**

ప్రతిపక్షంలోనూ ఎపి వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి అరాచక వైఖరి మారలేదని మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ మండిపడ్డారు. జగన్ శవరాజకీయాలు చేస్తున్నారని అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ..వైసిపి హయాంలోనే నాగమల్లేశ్వర రావు ఆత్మహత్య చేసుకున్నారని, నాగమల్లేశ్వరరావు చనిపోయింది గతేడాది జూన్ 9న అని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి అధికారంలోకి వచ్చింది గతేడాది జూన్ 12 తేదీన అని చెప్పారు. పోలీసుల వేధింపుల వల్లే ఆత్మహత్య అంటూ వైసిపి దుష్ప్రచారం చేస్తుందని కన్నా లక్ష్మీనారాయణ దుయ్యబట్టారు.

## సంక్షేమ పథకాలే ఆయుధంగా రేవంత్ సర్కార్ దూకుడు..!

**జయభేరి, హైదరాబాద్:**

త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకపక్షంగా ఫలితాలను సాధించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం వ్యూహాలను రచిస్తోంది. ఇప్పటికే అమలవుతున్న సంక్షేమ పథకాలతో పాటు కొత్తగా మరికొన్నింటిని అమలు చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ఎన్నికల్లో సత్తా చాటాలని ప్రయత్నిస్తోంది. ఎన్నికలకు ముందు పథకాలను అమలు చేయడంతో ఎక్కువ స్థానాల్లో విజయం సాధించే దిశగా కసరత్తు చేస్తోంది.

## జగన్ పర్యటనలకు ఆంక్షలు వుండవు

- షర్మిలా

**జయభేరి, విజయనగరం:**

బెట్టింగ్ లో ఆత్మహత్య చేసుకున్న వాళ్ళకు జగన్ పరామర్శ చేయడం ఏంటని ఏపీసీసీ ఛీఫ్ షర్మిలా రెడ్డి ప్రశ్నించారు. వారికి విగ్రహాలు కట్టడం ఏంటి ? సమాజం ఎటు పోతుంది? జగన్ ప్రజా సమస్యల మీద పోరాటం చేయండి. బల ప్రదర్శనలు కాదని అన్నారు. జగన్ బీజేపీకి దత్తపుత్రుడు కాబట్టి..అన్ని అనుమతులు ఇస్తున్నారు. దగ్గరుండి బలప్రదర్శనలు చేయిస్తున్నారు. ప్రజా సమస్యల మీద పోరాటాలు చేసే కాంగ్రెస్ కి మాత్రమే ఆంక్షలని అన్నారు. జగన్ పర్యటనలకు ఎందుకు ఆంక్షలు లేవు ? చంద్రబాబు సమాధానం చెప్పాలని షర్మిలా రెడ్డి అన్నారు.



## విశ్వంభరలో అదిరిపోయే

# ఐటమ్ నంబర్?

ఈ ఏడాది రాబోతున్న చిరంజీవి సినిమా 'విశ్వంభర'. వశిష్ట దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ఇప్పటికే దాదాపు షూటింగ్ పూర్తి చేసుకుంది. ఓ వైపు పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు కూడా జరుగుతున్నాయి. ఇదిలావుంటే.. ఈ సినిమా గురించి ఓ ఆసక్తికరమైన న్యూస్ ఒకటి వెలుగు చూసింది. కథానుగుణంగానే ఈ సినిమాలో ఐటెం సాంగ్‌ని మేకర్స్ ప్లాన్ చేశారట. నిజానికి ఈ సినిమా సంగీత దర్శకుడు ఎం.ఎం.కీరవాణి కాగా, కేవలం ఈ పాట కోసమే భీమ్స్ సిసిరోలియోని మేకర్స్ రంగంలోకి దింపారట.

ప్రస్తుతం భీమ్స్ ఈ పాటను స్వరపరిచే పనిలో ఉన్నారట. ఈ ఐటమ్‌సాంగ్‌లో చిరంజీవితోపాటు నర్తించే అదృష్టాన్ని కన్నడ నటి నిశ్వికా నాయుడు సొంతం చేసుకున్నదని సమాచారం. కన్నడ చిత్రం 'కరటక దమనక'లో ప్రభుదేవతో కలిసి నిశ్వికా నర్తించిన 'హితలకా కరిబయడా మావ..' సాంగ్ తెలుగునాట కూడా ఎంత హిట్ అయ్యిందో తెలిసిందే.

ఆ పాటలో ప్రభుదేవాకు ధీటుగా డాన్స్ చేసిన నిశ్వికా.. త్వరలో మెగాస్టార్‌తో కలిసి స్టెప్పులేయనుందని ప్రస్తుతం ఫిల్మ్ వర్గాల్లో టాక్. యూవీ క్రియేషన్స్ పతాకంపై వి.వంశీకృష్ణారెడ్డి, ప్రమోద్ ఉప్పలపాటి, విక్రమ్‌రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న విషయం తెలిసిందే.

# మజిలీ దర్శకుడితో 25వ సినిమా?



అక్కినేని నాగచైతన్య 25వ చిత్రానికి రంగం సిద్ధమవుతున్నది. ప్రస్తుతం ఆయన కార్తీక్ దండు దర్శకత్వంలో తన 24వ సినిమాను చేస్తున్నారు. ఈ చిత్రం నిర్మాణ దశలో ఉంది. ఈ సినిమా తర్వాత శివ నిర్వాణ దర్శకత్వంలో నాగచైతన్య తన 25వ సినిమా చేయనున్నారు. ఇప్పటికే శివ నిర్వాణ చెప్పిన కథక చైతూ ఓకే చెప్పేశారు. మైత్రీ మూవీమేకర్స్ ఈ సినిమాను నిర్మించనున్నది.

నాగచైతన్య, శివ నిర్వాణ కాంబినేషన్‌లో వచ్చిన 'మజిలీ' చిత్రం విమర్శకుల ప్రశంసలందుకోవడంతోపాటు వాణిజ్యపరంగా కూడా మంచి విజయాన్ని సాధించింది. వీరిద్దరు రెండోసారి కలిసి పనిచేస్తున్న ఈ చిత్రం 'మజిలీ'ని మించిన ఎమోషన్స్‌తో సాగుతుందని సమాచారం. ప్రస్తుతం శివ నిర్వాణ డైలాగ్ వెర్షన్‌ని సిద్ధం చేసుకునే పనిలో ఉన్నారు. ఈ ఏడాది చివర్లో ఈ సినిమా పట్టాలెక్కే అవకాశం ఉందని సమాచారం.



# బ్యాడ్ లక్ సఖి..!

అవకాశాలు లేక తన గ్లామర్ తో దర్శక నిర్మాతలను ఆకర్షిస్తున్న ఈ అమ్మడు ఎవరో కాదు.. తెలుగులో చేసిన మొదటి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. తన అందం, అభినయంతో కట్టిపడేసింది. కానీ ఆతర్వాత అంతగా సక్సెస్ అందుకోలేకపోయింది. వరుసగా సినిమాలు చేసినప్పటికీ అంతగా హిట్స్ అందుకోలేదు. ఆమె ఎవరో కాదు బోల్డ్ బ్యూటీ సీరత్ కపూర్. శర్వానంద్ హీరోగా నటించిన రన్ రాజా రన్ సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. ఆతర్వాత ఈ అమ్మడు బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో మెప్పించింది. ఆతర్వాత తెలుగులో ఎక్కడా కనిపించలేదు ఈ చిన్నది. రన్ రాజా రన్ సినిమా తర్వాత కొన్ని సినిమాలు చేసింది..కానీ.. ఈ ముద్దుగుమ్మకు అనుకున్నంతగా గుర్తింపు రాలేదు. దీంతో అవకాశాలు సైతం తగ్గిపోయాయి. స్పెషల్ సాంగ్స్ కూడా చేసింది కానీ అంతగా గుర్తింపు రాలేదు. అయితే ఈ హీరోయిన్ ఇప్పుడు సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ అయ్యింది. 2015లో సందీప్ కిషన్ నటించిన టైగర్ చిత్రంలో నటించింది. ఇక ఆ తర్వాత కొలంబస్, రాజు గారి గది 2, టచ్ చేసి చూడు, ఒక్క క్షణం చిత్రాల్లో నటించింది. అయితే ఈ సినిమాలన్ని బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్స్ కాగా.. ఈ అమ్మడుకు మాత్రం మంచి క్రేజ్ వచ్చింది. బాలీవుడ్ ఇండస్ట్రీలో కొరియోగ్రాఫర్ గా చేసిన సీరత్ కపూర్.. ఆ తర్వాత నటనపై ఆసక్తితో హీరోయిన్ గా అడుగుపెట్టింది. ఇదిలా ఉంటే.. తాజాగా ఆమె షేర్ చేసిన లేటెస్ట్ గ్లామర్ ఫోటోస్ వైరలవుతున్నాయి. ఈ ఫోటోలకు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు.



# కట్ చేస్తే రూ. 3కోట్లు

తెలుగులో ఎంతో మంది ముద్దుగుమ్మలు తమ అందచందాలతో, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. కానీ ఆతర్వాత టాలీవుడ్ కు దూరం అయ్యారు. తెలుగులో కొన్ని సినిమాలే చేసి ఆ తర్వాత బాలీవుడ్ కు చెక్కేసినవారు చాలా మంది ఉన్నారు. కొంతమంది ముద్దుగుమ్మలు ఒకటి రెండు సినిమాలతోనే పరిమితం అవుతున్నారు. పెళ్లి చేసుకొనో.. లేక అవకాశాలు లేక సినిమాలకు దూరం అయ్యారు. ఒక ముద్దుగుమ్మ తెలుగులో రెండే సినిమాలు చేసింది. అందులో ఒకటి డిజాస్టర్ కాగా ఓ సినిమా సంచలన విజయం సాధించింది. కానీ ఈ బ్యూటీకి ఆఫర్స్ మాత్రం లేదు. ఇప్పుడు ఒకొక్క సినిమాకు రూ. 3 కోట్లు వసూల్ చేస్తుంది ఈ చిన్నది. అలాగే ఆమె ఆస్తి పాస్తులు కూడా కోట్లల్లో ఉన్నాయి. అంతే కాదు ఇండస్ట్రీలో ఆమెను మించిన హాట్ బ్యూటీ లేదు. ఇండస్ట్రీలో హాట్ బ్యూటీగా పేరు తెచ్చుకుంది ఆమె.. అందంలో అప్సరస.. కానీ తెలుగులో చేసిన సినిమాలు మాత్రం రెండు సినిమాలే ఒకటి డిజాస్టర్, మరో సినిమా భారీ హిట్. ఆమె ఎవరో కాదు దిశా పటాని. ఈ బాలీవుడ్ భామ తెలుగులో లోఫర్ అనే సినిమాతో పరిచయం అయ్యింది. పూరిజగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. ఆతర్వాత బాలీవుడ్ కు చెక్కేసింది అక్కడ వరుసగా సినిమాలు చేసింది ఈ బ్యూటీ.. కానీ ఆ సినిమాలు అంతగా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. ఈ చిన్నది బీటెక్ పూర్తి చేసింది. బీటెక్ తర్వాత మోడలింగ్ లోకి వచ్చింది. ఆతర్వాత నటిగా మారింది. బాలీవుడ్ లో వరుసగా సినిమాలు చేసి విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. ఇక ప్రభాస్ హీరోగా నటించిన కల్కి సినిమాలోనూ నటించింది ఈ చిన్నది. కల్కి సినిమా ఏకంగా రూ. 1000 కోట్లకు పైగా వసూల్ చేసిన విషయం తెలిసిందే. అలాగే చివరిగా కంగువ సినిమాలోనూ మెరిసింది. ఈ అమ్మడు ఒకొక్క సినిమాకు రూ.3 కోట్లు అందుకుంటుంది. ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది. ఇక ఈ భామ సోషల్ మీడియాలో పోస్ట్ చేసే హాట్ ఫోటోలకు విపరీతమైన క్రేజ్ ఉంటుంది.

# నేరుగా ఓటీటీలోకి రాబోతున్న అభిషేక్ బచ్చన్ మూవీ



బాలీవుడ్ నటుడు అభిషేక్ బచ్చన్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'కాళిధర్ లపతా'. దైవిక్ భగేలా, జీషన్ అయూబ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి మధుమిత దర్శకత్వం వహించగా.. జీ స్టూడియోస్ బ్యానర్‌పై నిర్మించింది. ఇటీవలే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం థియేటర్‌లలో విడుదల కాకుండా నేరుగా ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక జీ5లో జూలై 4న స్ట్రీమింగ్ కాబోతుంది. ఈ విషయాన్ని అభిషేక్ బచ్చన్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు.

ఈ సినిమా కథ విషయానికి వస్తే.. రూరల్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కిన ఈ చిత్రం ఒక వృద్ధుడి చుట్టూ తిరుగుతుంది. తన కుటుంబం తనను వదిలించుకోవాలని అనకుంటుందని తెలుసుకున్న ఆ వృద్ధుడు ఇంటి నుండి పారిపోవడానికి ప్రయత్నిస్తాడు.

ఈ క్రమంలో, అతనికి ఎనిమిదేళ్ల అనాథ అయిన బల్లుతో ఊహించని పరిచయం అవుతుంది. అయితే బల్లు పరిచయం అయ్యాకా అతడి జీవితంలో జరిగిన సంఘటనలు ఏంటి అనేది ఈ సినిమా కథ.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com